www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
25 ఆగస్టు 2023
సంపుటి:1 సంచిక:312

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



రాజ్‌భవన్‌లో ఇంట్రెస్టింగ్ సీన్..
గవర్నర్ తమిళిసైతో సీఎం కేసీఆర్ భేటీ
20 నిమిషాల పాటు ప్రత్యేకంగా చర్చ
ఎమ్మెల్సీల నియామకంపై రిక్వెస్ట్

## మేడం.. మనస్సులో ఏం లేదు కదా!

**విశాల భారతి, స్టేట్ బ్యూరో :** చాలా రోజుల తర్వాత గవర్నర్ తమిళి సై సౌందర రాజన్, సీఎం కేసీఆర్ మధ్య ప్రత్యేక చర్చ జరిగింది. నాలుగేండ్ల తర్వాత రాజ్‌భవన్ మంత్రులు, అధికారులతో కళకళలాడింది. ఇందుకు పట్నం మహేందర్‌రెడ్డి ప్రమాణస్వీకార కార్యక్రమం వేదికైంది. మొన్నటికి మొన్న పంద్రాగస్టు సందర్భంగా రాజ్ భవన్ ఎట్ హోంను బాయ్‌కాట్ చేసిన కేసీఆర్ అండ్ టీం తాజాగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి మంత్రిగా ప్రమాణస్వీకారం సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు రాజ్ భవన్‌లో అడుగు పెట్టారు. దీంతో రాజ్‌భవన్‌లో సందడి వాతావరణం నెలకొంది.

**ఎమ్మెల్సీలపై చర్చ**

గత కొంతకాలంగా గవర్నర్ తమిళిసైతో కేసీఆర్‌కు సత్సంబంధాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ప్రభుత్వం పంపించిన బిల్లులను గవర్నర్ పెండింగ్‌లో పెట్టారు. దీంతో ప్రభుత్వ పెద్దలు.. గవర్నర్ మీద గుర్రుగా ఉన్నారు. ఇటీవల ఆగస్టు 15న రాజ్‌భవన్‌లో జరిగిన "ఎట్ హోం" కార్యక్రమానికి కూడా ప్రభుత్వం నుంచి ఎవరూ హాజరుకాలేదు. దీంతో గవర్నర్‌తో ప్రభుత్వానికి సరైన సంబంధాలు లేవని పొలిటికల్‌గా చర్చ నడిచింది. కానీ పట్నం మహేందర్‌రెడ్డి ప్రమాణస్వీకార కార్యక్రమానికి మాత్రం ప్రభుత్వం నుంచి అందరూ హాజరుకావడంతో ఈ పరిణామం

..మిగతా |2| లో



## బీసీ బిడ్డ మంత్రి పదవి రెడ్డికి ఇస్తారా?

- తెలంగాణలో సామాజిక న్యాయం ఎక్కడ?
- ఒక్క మాదిగబిడ్డకైనా మినిస్టర్ పోస్ట్ ఇచ్చారా?
- మేమొస్తే సామాజిక న్యాయం చేస్తాం
- కేసీఆర్ గజ్వేల్ కే ముఖ్యమంత్రా?
- పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి

**విశాలభారతి, హైదరాబాద్:** పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీ బిడ్డ ఈటల రాజేందర్ మంత్రి పదవిని.. బీసీ బిడ్డకు ఇవ్వకుండా రెడ్డి సమాజికవర్గానికి ఎందుకు ఇచ్చారని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. గురువారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలోనే సామాజిక న్యాయం సాధ్యమని చెప్పారు. తెలంగాణ కేబినెట్ లో మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారు

..మిగతా |2| లో



## తగ్గేదేలే..

అల్లు అర్జున్ కు జాతీయ అవార్డు
తెలుగు హీరోకు మొదటి సారి..

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:** తెలుగు సినీ హీరోలెవ్వరికీ దక్కని అరుదైన అదృష్టం అల్లు అర్జున్ ని వరించింది. తెలుగు సినీ చరిత్రలో ఇప్పటి వరకూ ఎవరికీ జాతీయ ఉత్తమ నటుడు అవార్డు రాలేదు. ఆ అవార్డు అందుకోబోతున్న తొలి తెలుగు హీరోగా అల్లు అర్జున్ చరిత్ర పుటల కెక్కుతున్నారు. తాజాగా ప్రకటించిన జాతీయ అవార్డుల్లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఉత్తమ నటుడుగా ఎంపికయ్యారు. 2021 సంవత్సరానికి గాను పుష్ప సినిమాకు అల్లు అర్జున్ కి ఈ గౌరవం దక్కింది.

ఉత్తమ నటిగా ఆలియా భట్ (గంగూభాయి కఠియావాడి), కృతి సనన్(మిమి) ఇద్దరూ ఎంపిక కావడం విశేషం. 31 విభాగాల్లో ఫీచర్ ఫిల్మ్స్ కి, 24 విభాగాల్లో నాన్ ఫీచర్ ఫిల్మ్స్ కి అవార్డులు ప్రకటించారు. ఉత్తమ చిత్రంగా రాకెట్రీ - ది నంబీ ఎఫెక్ట్ అవార్డు గెలుచుకుంది. ఉత్తమ దర్శకుడిగా నిఖిల్ మహాజన్ ఎంపికయ్యారు. ఆయన మరాఠీలో గోదావరి అనే సినిమా తీశారు.

**ఆర్ఆర్ఆర్ కి అవార్డుల పంట..**

ఆర్ఆర్ఆర్ సినిమాకు ఏకంగా 6 అవార్డులు రావడం మరో విశేషం. ఆస్కార్ తో ప్రపంచ గుర్తింపు సాధించిన ఆర్ఆర్ఆర్ సినిమాకు గాను.. బెస్ట్ స్టంట్ కొరియోగ్రాఫర్ గా కింగ్ సాల్మన్, బెస్ట్ కొరియోగ్రఫర్ గా ప్రేమ్ రక్షిత్, బెస్ట్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కోసం ఎంఎం కీరవాణి, బెస్ట్ ప్లేబ్యాక్ సింగర్ గా కాలభైరవ ఎంపికయ్యారు. బెస్ట్ స్పెషల్ ఎఫెక్ట్స్, బెస్ట్ పాపులర్ సినిమాగా కూడా ఆర్ఆర్ఆర్ జాతీయ అవార్డులకు ఎంపికైంది. ఉత్తమ గేయ రచయితగా కొండపొలం చిత్రానికి గాను చంద్రబోస్, ఉత్తమ సంగీత దర్శకుడిగా పుష్ప సినిమాకు దేవిశ్రీప్రసాద్ ఎంపికయ్యారు.



## 'మొఖిలా' 'రియల్' మార్క్

**గజం గరిష్టంగా రూ. 75 వేలు**

- కనిష్టంగా గజం రేటు రూ.56 వేలు
- ప్లాట్ల కోసం పోటీ
- రెండు సెషన్లలో 60 ప్లాట్ల అమ్మకం
- సరాసరి రేటు రూ.62,948
- సెకండ్ డే రెవెన్యూ రూ.131.72కోట్లు

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:** మోఖిల ప్లాట్లకు జోరు కొనసాగింది. హెచ్ఎండీఏ లేఅవుట్ లో ప్లాట్ల కొనుగోళ్ల ప్రక్రియలో భాగంగా రెండు రోజుల్లో 60 ప్లాట్లను విక్రయించారు. రంగారెడ్డి జిల్లా, శంకరపల్లి మండలం, మోఖిల ప్రాంతంలో హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) దాదాపు 165 ఎకరాల విస్తీర్ణంలో 300 గజాల చొప్పున 1,321 ప్లాట్లతో మోకఖిలలో రెసిడెన్షియల్ లేఅవుట్ ను రూపొందించి,

..మిగతా |2| లో

## బీఆర్ఎస్‌ను గద్దె దింపేవరకు పోరాటం

**ఖమ్మం సభలో బీజేపీ విధానాన్ని ప్రకటిస్తాం**

- రైతుబంధే అన్ని సమస్యలకు పరిష్కారం కాదు
- కౌలు రైతుల కష్టాలకు కారణం బీఆర్ఎస్ పార్టీయే
- మహిళా రిజర్వేషన్ల గురించి మాట్లాడే హక్కు కోల్పోయారు
- జాతీయ ఉత్తమ నటుడిగా ఎంపికైన అల్లు అర్జున్ కు విషెస్
- ఆర్ఆర్ఆర్ చిత్ర యూనిట్‌కూ శుభాకాంక్షలు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి



**విశాల భారతి, స్టేట్ బ్యూరో :** బీఆర్ఎస్‌ను గద్దె దింపేవరకు బీజేపీ పోరాటం చేస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈ నెల 27న తెలంగాణలో పర్యటించనున్నట్లు తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఎన్నికలకు ముందు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం యావత్ తెలంగాణను మోసం చేస్తోందన్నారు. రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, సమగ్రమైన పంటల బీమా పథకం తెలంగాణలో అమలు చేయకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారన్నారు. రైతులకు ఉచితంగా ఎరువులు ఇస్తామని చెప్పి వెన్నుపోటు పొడిచారన్నారు. వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై అందించడం లేదన్నారు. రైతుల సమస్యలన్నింటికి రైతు బంధు పరిష్కారం కాదని తెలిపారు. తెలంగాణలోని లక్షలాది కౌలు రైతుల పరిస్థితి ఏమిటన్నారు. మహిళా రిజర్వేషన్లపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. కేసీఆర్ తొలి కేబినెట్లో మహిళా

..మిగతా |2| లో



## రేగా ఊసరవెల్లి


- కాంగ్రెస్ లో గెలిచి బీఆర్ఎస్ లో చేరాడు
- భద్రాచలానికి చేసిందేంటి?
- పొదెం వీరయ్య సంచలన ఆరోపణలు

రేగ కాంతారావుపై ఎమ్మెల్యే పొదెం వీరయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. "ఊసరవెల్లిలా రంగులు మార్చే బుద్ధి నీది. కాంగ్రెస్‌లో గెలిచి బీఆర్ఎస్‌లో చేరి కాంగ్రెస్ఫలాలను అనుభవిస్తున్నది నువ్వు. నేను నిజాయితీగా ఉన్న కాంగ్రెస్‌లోనే ఉంటా. నీలా రంగులు మార్చే బుద్ధి నాది కాదు. ఈ దేశాన్ని కాంగ్రెస్ పార్టీ ఎంత అభివృద్ధి చేసిందో నీకు తెల్వదా?భారతదేశానికి స్వాతంత్రం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ,

..మిగతా |2| లో

## మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన పట్నం

రాజ్ భవన్ లో కార్యక్రమం
ఈటల స్థానం పట్నంతో భర్తీ
మంత్రిగా ప్రమాణం చేస్తే మెత్తబడ్డట్టు కాదు
పట్నం మహేందర్ రెడ్డి కామెంట్స్



**విశాలభారతి, హైదరాబాద్:** తెలంగాణ మంత్రివర్గ విస్తరణలో భాగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్ భవన్ లో రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ మహేందర్ రెడ్డితో మంత్రిగా ప్రమాణం చేయించారు. గురువారం (ఆగస్టు 24) ఈ కార్యక్రమానికి సీఎం కేసీఆర్ కూడా హాజరు అయ్యారు. అందరు మంత్రులతో పాటుగా బీఆర్ఎస్ నేతలు కూడా ఈ కార్యక్రమానికి హాజరు అయ్యారు. గత మార్చి నెలలో ఈటల రాజేందర్ బర్తరఫ్ చేయడంతో ఖాళీ అయిన మంత్రి స్థానం అలాగే ఉండిపోయిన సంగతి తెలిసిందే. ఆ స్థానాన్ని ఇప్పుడు మహేందర్ రెడ్డితో భర్తీ చేస్తున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల కోసం విడుదల చేసిన బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితాలో మహేందర్ రెడ్డి పేరు లేదు. ఆయన్ను బుజ్జగించేందుకు మంత్రివర్గంలోకి ఆయన్ను తీసుకుంటున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కీలక నేత పట్నం


..మిగతా |2| లో

## ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి అనర్హత వేటు



**తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు**

- ఎమ్మెల్యేగా డీకే అరుణను ఎమ్మెల్యేగా గుర్తించాలని ఆదేశం
- రూ.3 లక్షల ఫైన్
- తప్పుడు అఫిడవిట్ నమోదు చేశారంటూ ఫిర్యాదు





**విశాలభారతి, హైదరాబాద్:** గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి షాకిచ్చింది తెలంగాణ హైకోర్టు. తప్పుడు అఫిడవిట్ సమర్పించారని నిర్ధారించిన హైకోర్టు.. ఆయనపై అనర్హత వేటు వేసింది. ఆయన ఎన్నిక చెల్లదని, రెండో స్థానంలో నిలిచిన డీకే అరుణను ఎమ్మెల్యేగా గుర్తించాలని ఆదేశించింది. కృష్ణమోహన్ రెడ్డికి రూ.3 లక్షల జరిమానా సైతం విధించింది. కృష్ణ మోహన్ రెడ్డి తప్పుడు అఫిడవిట్ సమర్పించారని గతంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు డీకే అరుణ. కొద్ది రోజుల క్రితం కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావుపైనా హైకోర్టు అనర్హత వేటు వేసిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో జలగం వెంకట్రావును ఎమ్మెల్యేగా ప్రకటించింది. అయితే వనమా సుప్రీంకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకోవడంతో జలగం ఎమ్మెల్యేగా ప్రమాణం చేయలేకపోయారు. దీంతో కృష్ణమోహన్ రెడ్డి కూడా సుప్రీంకోర్టుకు వెళ్లే అవకాశాలున్నాయి. సుప్రీంకోర్టులో స్టే లభిస్తే.. పదవి

..మిగతా |2| లో

# బీసీ బిడ్డ మంత్రి పదవి రెడ్డికి ఇస్తారా?

మొదటిపేజీ తరువాయి

మంత్రులుగా ఎందుకు లేరని ప్రశ్నించారు. కేసీఆర్ గజ్వేల్ కు మాత్రమే ముఖ్యమంత్రా? అని నిలదీశారు.

26న చేవెళ్ల ప్రజా గర్జనకు పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సభలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటిస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి చేవెళ్లతో ఎంతో అనుబంధం ఉందన్నారు. వికారాబాద్ లో ఈసారి ఎట్టిపరిస్థితుల్లో ప్రసాద్ ను గెలిపించాలని సూచించారు. తెలంగాణ వస్తే ఈ ప్రాంతానికి గోదావరి నీళ్లు వస్తాయనుకున్నాం కానీ రాలేదు. తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనలో... ఈ ప్రాంతానికి గోదావరి జలాలు రాకుండా అడ్డుకున్నారని విమర్శించారు. కాళ్లల్లో కట్టెలు పెట్టే జగన్ ను పిలిచి పంచభక్ష పరమన్నాలు ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. 'కాంగ్రెస్ హయాంలో 3200 కోట్లు ఇచ్చి అభివృద్ధి చేసేందుకు కృషి చేసింది.. కానీ కేసీఆర్ ఈ ప్రాంతానికి నిధులు ఎందుకు ఇవ్వరు? కేసీఆర్ కు లక్ష కోట్లు ఎలా వచ్చాయి?

నీళ్లు, నిధులు, నియామకాల హామీని కేసీఆర్ అటకెక్కించారు. ఎస్సీ, ఎస్టీ నిధులు దారి మళ్లించి బీసీ మంత్రి ఈటల రాజీనామా చేస్తే.. ఆ పదవిని బీసీకి ఇవ్వకుండా ఎవరికి ఇచ్చారో ఆలోచించండి.. రాష్ట్రంలో 119 సీట్లలో ఒక్క ముదిరాజ్ కు కూడా టికెట్ ఇవ్వలేదు. ముదిరాజులపై కేసీఆర్ పగబట్టారు... 50శాతం ఉన్న బీసీలకు మూడు మంత్రి పదవులు. అరశాతం ఉన్న కేసీఆర్ వర్గానికి 4 మంత్రి పదవులా? ఒక్క మాదిగ బిడ్డకు కూడా మంత్రి పదవి ఇవ్వలేదు. తెలంగాణలో సామాజిక న్యాయం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే సామాజిక న్యాయం అందుతుంది. మోదీ, కేసీఆర్, అసదుద్దీన్ ముగ్గురూ తోడు దొంగలు. కారు ఢిల్లీకి వెళ్లి కమలం అవుతోంది. బీఆరెస్, ఎంఐఎం కు ఓటు వేస్తే మోదీకి వేసినట్టే' అంటూ రేవంత్ విమర్శించారు.



# బీఆర్ఎస్‌ను గద్దె దింపేవరకు పోరాటం

మొదటిపేజీ తరువాయి

మంత్రి లేకుండా అయిదేళ్లు పాలించారని, టిక్కెట్‌లు ఇవ్వడంలోను మహిళలకు ప్రాధాన్యత లేదన్నారు. అలాంటి వారికి విమర్శించే హక్కు లేదన్నారు. అమిత్ షా పర్యటన గురించి మాట్లాడుతూ.. ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో కేంద్ర హోంమంత్రి విజయవాడకు వస్తారని, అక్కడి నుండి హెలికాప్టర్ ద్వారా భద్రాచలం వచ్చి, శ్రీసీతారామచంద్రస్వామిని దర్శించుకుంటారని తెలిపారు. ఆ తర్వాత ఖమ్మంలో రైతు గోస.. బీజేపీ భరోసా బహిరంగ సభలో పాల్గొంటారన్నారు.

## తెలుగు సినిమా సత్తా చాటడం గర్వకారణం

నిన్న చంద్రయాన్ -3 ప్రయోగం విజయవంతం కావడం 140 కోట్లమంది భారతీయులకు గర్వకారణమన్న కిషన్ రెడ్డి.. ఇవాళ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన.. 69వ జాతీయ సినిమా అవార్డుల్లో తెలుగు సినిమా సత్తాచాటడం.. తెలుగు ప్రజలందరికీ గర్వకారణమన్నారు. పుష్ప సినిమాతో అంతర్జాతీయంగా తెలుగు సినిమా స్టేటస్‌ను పెంచిన అల్లు అర్జున్.. ఉత్తమ జాతీయ నటుడి అవార్డుకు ఎంపికవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అల్లు అర్జున్‌కు, చిత్ర యూనిట్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నాన్నారు. అల్లు అర్జున్ మరిన్ని చిత్రాల్లో నటించడం ద్వారా తెలుగు సినిమాకు మరింత గుర్తింపును తీసుకొస్తూ.. మరిన్ని అవార్డులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు కిషన్ రెడ్డి వెల్లడించారు. ఇప్పటికే పలు అంతర్జాతీయ సినిమా వేదికలపై పలు అవార్డులు, రికార్డులను సొంతం చేసుకున్న 'ఆర్ఆర్ఆర్' చిత్రం.. ఉత్తమ ప్రజాదరణ కలిగిన చిత్రంగా ఎంపికవడం పట్ల.. చిత్ర దర్శకుడు రాజమౌళి, నటులు జూనియన్ ఎన్టీఆర్, రామ్‌చరణ్ తేజ్ తోపాటు చిత్ర యూనిట్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్ఆర్ఆర్ చిత్రం'ఉత్తమ స్టంట్ కొరియోగ్రాఫర్, ఉత్తర డాన్స్ కొరియోగ్రాఫర్, ఉత్తమ స్పెషల్ ఎఫెక్ట్' విభాగాల్లో అవార్డులకు ఎంపికవడం సంతోషకరమన్న కిషన్ రెడ్డి.. ఈ చిత్ర.. స్టంట్, డాన్స్ కొరియో గ్రాఫర్ ప్రేమ్ రక్షిత్.. వీఎఫ్ఎక్స్ బాధ్యుడు శ్రీనివాస్ మోహన్ లకు అభినందనలు తెలియజేశారు.

# ప్రమాణస్వీకారం చేసిన పట్నం

మొదటిపేజీ తరువాయి

మహేందర్ రెడ్డి. ఈ జిల్లాలో ఈయనకు మంచి పట్టుంది. ఈయన గతంలో మంత్రిగా పని చేశారు. తర్వాత జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయన గెలిచారు. తర్వాత మంత్రి పదవి వస్తుందని ఆశించినా.. సీఎం కేసీఆర్ మంత్రి పదవి ఇవ్వలేదు. దీనిపై మహేందర్ రెడ్డి గతంలో అసహన వ్యాఖ్యలు చేశారు. అయితే, కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లుగా లీకులు కూడా ఇచ్చారు. ఈ నేపథ్యంలో సీఎం కేసీఆర్ అభ్యర్థులను ప్రకటన చేయడం, అందులో మహేందర్ రెడ్డి పేరు లేకపోవడంతో ఇక ఆయన్ను బుజ్జగించేందుకు మంత్రి పదవి ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారు.

**పదవి అంగీకరించినంత మాత్రాన మెత్తబడ్డట్లు కాదు - మహేందర్ రెడ్డి**

మంత్రి పదవి తీసుకోవడానికి అంగీకరించినంత మాత్రాన తాను మెత్తబడినట్లు కాదని .. ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీపై పరిస్థితిని బట్టి నిర్ణయం తీసుకుంటానని మీడియాతో వ్యాఖ్యనించారు. గత ఎన్నికల్లో తాండూరు నుంచి పోటీ చేసిన మహేందర్ రెడ్డి.. స్వల్ప తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి పైలట్ రోహిత్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. అయితే తర్వాత రోహిత్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. సిట్టింగ్‌లు అందిరికీ టిక్కెట్లు ఇవ్వాలనుకున్న కేసీఆర్.. ఫిరాయింపు ఎమ్మెల్యేలకూ అదే చాన్స్ ఇచ్చారు. దీతో మహేందర్ రెడ్డి పార్టీ మారిపోతారన్న ప్రచారం ఊపందుకుంది. కానీ అనూహ్యంగా ఆయనకు కేసీఆర్ కేబినెట్ లో చోటు కల్పిస్తున్నారు. మహేందర్ రెడ్డి పార్టీ మారకుండా.. బుజ్జగించేందుకు కేసీఆర్ మంత్రి పదవి ఆఫర్ చేశారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి.

## ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి
# అనర్హత వేటు

మొదటిపేజీ తరువాయి

కాలం ముగిసిపోయే వరకు ఈ కేసు తేలే అవకాశం ఉండదు. మొత్తంగా.. 2018 ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ప్రత్యర్థులపై దాఖలు చేసిన పిటిషన్ల విచారణ చివరి దశకు రావడంతో.. ఊహించని తీర్పులు వస్తున్నాయి. తెలుగుదేశం పార్టీతో రాజకీయ జీవితం ప్రారంభించిన కృష్ణమోహన్ రెడ్డి.. 2009లో టీడీపీ తరఫున గద్వాల్ నియోజవర్గం నుంచి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి డీకే అరుణ చేతిలో ఓడిపోయారు. తర్వాత తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరిన కృష్ణమోహన్ రెడ్డి.. 2014లో ఆ పార్టీ తరఫున బరిలో దిగి ఓడిపోయారు. అయితే 2018లో జరిగిన ముందస్తు ఎన్నికల్లో.. మాజీ మంత్రి, కాంగ్రెస్ అభ్యర్థి డీకే అరుణపై దాదాపు 30 వేల ఓట్ల తేడాతో విజయం సాధించారు. ప్రస్తుతం గద్వాల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడిగానూ కొనసాగుతున్నారు. ఇక డీకే అరుణ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరిపోయారు. ఆ పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు.

**సుప్రీంకోర్టుకు బండ్ల**

ఎన్నిక చెల్లదంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టును ఆశ్రయించనున్నట్లు గద్వాల ఎమ్మెల్యే బండ కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. ఎన్నికల అఫిడవిట్‌లో తాను ఉద్దేశపూర్వకంగా ఎలాంటి సమాచారం దాచిపెట్టలేదన్నారు. డీకే అరుణ కోర్టును తప్పుదోవ పట్టించారని కృష్ణమోహన్ రెడ్డి ఆరోపించారు. హైకోర్టు నుంచి తనకు నోటీసులు అందలేదని.. అందువల్ల తన వాదనలు లేకుండానే తీర్పు వచ్చిందన్నారు. న్యాయవ్యవస్థ, చట్టాలపై తనకు నమ్మకం ఉందని సుప్రీంకోర్టులో అప్పీలు చేస్తానన్నారు.



## బుచ్చయ్యను వెంటాడుతున్న
# బాలరిష్టాలు

### మూడోసారి దక్కని ఎమ్మెల్యే టికెట్
### నిరుత్సాహానికి గురైన ఆయన అనుచరులు
### బాలసాని అనుచరుడిగా ఉండడమే శాపమా?

**విశాల భారతి, స్టేట్ బ్యూరో :**

ప్రభుత్వ ఉద్యోగాన్ని వదులుకొని పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన బోదెబోయిన బుచ్చయ్యను రాజకీయ బాలారిష్టాలు వెంటాడుతున్నాయి. వాజేడు మండలంలో వరుస విజయాలు సాధిస్తూ తిరుగులేని నాయకుడిగా ఎదిగాడు బుచ్చయ్య, టీడీపీ పార్టీ నుంచి వాజేడు ఎంపీపీ, జడ్పీటీసీ పదవులను చేపట్టి అంచెలంచెలుగా ఎదుగుతూ టీడీపీ పార్టీ తరపున 2014లో భద్రాచలం ఎమ్మెల్యే టికెట్ కోసం శతవిధాలుగా ప్రయత్నం చేశారు. హైకమాండ్ భద్రాచలం ఎమ్మెల్యే టికెట్ పనీశ్వరమ్మకు ఇవ్వడంతో ఆయన ప్రయత్నాలకు ఫలితం లేకుండా పోయింది. 2019 లో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న బోదెబోయిన బుచ్చయ్య భద్రాచలం ఎమ్మెల్యే టికెట్ కోసం మళ్లీ చేయని ప్రయత్నమంటూ లేదు. ఆయనకు కచ్చితంగా టికెట్ ఇప్పిస్తానని నమ్మబలికిన మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ బుచ్చయ్యను ఆయన అనుచరుడుగా తిప్పుకోవడం మొదలుపెట్టారు. దీంతో బుచ్చయ్యకు బాలారిష్టాలు మొదలయ్యాయి. 2019 ఎన్నికల్లో భద్రాచల ఎమ్మెల్యే టికెట్ ఆశించిన బుచ్చయ్యకు టిక్కెట్ దక్కకుండా చుక్కెదురైంది. భద్రాచలం ఎమ్మెల్యే టికెట్ బీఆర్ఎస్ నుంచి తెల్లం వెంకట్రావుకు కేటాయించడంతో బోదెబోయిన బుచ్చయ్య వర్గం నిరాశకు లోనైంది. ఆ తర్వాత నామినేటెడ్ పోస్ట్ అయిన నూగూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కింది. బాలసాని లక్ష్మీనారాయణ ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీగా ఉండడంతో బోదబోయిన బుచ్చయ్య వర్గం ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ అనుచరులు గా తిరగడం మొదలుపెట్టారు. ఎప్పటికైనా తనకు భద్రాచలం ఎమ్మెల్యే టికెట్ దక్కుతుందని ఆశించిన బుచ్చయ్య, బాలసానిని నమ్ముకుని రాజకీయంగా మళ్లీ అడుగులు వేశారు. 2019 ఎన్నికల్లో భద్రాచలం ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ పోదెం వీరయ్య విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో తెల్లం వెంకట్రావు బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఆయన ఓటమికి బాలసాని వర్గమే కారణమంటూ అప్పట్లో జోరుగా ప్రచారం జరిగింది. ఈ విషయాలు నేరుగా ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి వెళ్లడంతో అప్పటి నుంచి ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ బీఆర్ఎస్ పార్టీలో ప్రాధాన్యత తగ్గింది. తరువాత జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బాలసాని లక్ష్మీనారాయణ టికెట్ కేటాయించకపోవడం ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

బాలసానికి ఎమ్మెల్సీ పదవి దక్కకపోవడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పినపాక ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ రేగా కాంతారావు జపం మొదలుపెట్టారు. ఆయన వద్దకు పదేపదే తిరుగుతూ బోదెబోయిన బుచ్చయ్య తనకు భద్రాచలం టిక్కెట్ ఇప్పించాలని కోరారు. బుచ్చయ్య భద్రాచలం టికెట్ కోసం తమ ప్రయత్నాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వరకే పరిమితం చేయడంతో మళ్లీ ఇప్పుడు భద్రాచలం టిక్కెట్ దక్కకుండా పోయిందని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆయన టిక్కెట్ విషయంలో ఆది నుంచి అడ్డు పడుతున్నది ఎవరు? ఆనాడు టీడీపీలో టికెట్ దక్కకపోవడం నేడు బీఆర్ఎస్ లో టికెట్ ఇవ్వకపోవడానికి ఆయనను వెంటాడుతున్న బాలరిష్టాలే కారణమని ఏజెన్సీ మండలాలలో జోరుగా చర్చ కొనసాగుతుంది. మూడోసారి కూడా భద్రాచలం ఎమ్మెల్యే టికెట్ బోదెబోయిన బుచ్చయ్యకు దక్కకపోవడంతో తన అనుచర వర్గం నిరుత్సాహానికి గురవుతోంది. భద్రాచలం ఎమ్మెల్యే టికెట్ బోదే బోయిన బుచ్చయ్యకే దక్కుతుందని ప్రచారం చేసిన అనుచరుల ఆశలు గల్లంతయ్యాయి. బాలసాని వర్గంగా కొనసాగుతున్న బోదెబోయిన బుచ్చయ్య అనుచరులు పార్టీ నిర్ణయానికి కట్టుబడి పని చేస్తారా? లేక తెల్లం వెంకట్రావు ఓటమికి కారకులవుతారా.? వేచి చూడాలి.

## మేడం.. మనస్సులో
# ఏం లేదు కదా!

మొదటిపేజీ తరువాయి

ఆసక్తి రేపింది. ఇదిలా ఉంటే పట్నం మహేందర్‌రెడ్డి.. మంత్రిగా ప్రమాణస్వీకార కార్యక్రమం ముగిశాక ముఖ్యమంత్రి కేసీఆర్ రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసైతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా ఇటీవల గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలగా ఇద్దరి పేర్లను కేబినెట్ ప్రతిపాదించి రాజ్‌భవన్‌కు పంపించారు. కానీ గవ్నరర్ మాత్రం వాటిని ఆమోదించలేదు. దీంతో ఈ అంశం ప్రధానంగా ఇద్దరి మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీల నియామకంపై ఆమోదం తెలుపాలని సీఎం కోరినట్లు తెలుస్తున్నది. దీనిపై గవర్నర్ నుంచి సానుకూల సమాధానం రాలేదని కూడా చర్చ జరుగుతున్నది. గవర్నర్ కోటాలో దాసోజు శ్రవన్, కుర్రా సత్యనారాయణను ఎమ్మెల్సీలుగా ఎంపిక చేసి, కేబినెట్ ఆమోదించి, గవర్నర్‌ఆమోదం కోసం పంపించారు. గత నెల 31న పంపించిన ఈ ఫైల్‌ఇంకా తిరిగి రాలేదు. ఈ నేపథ్యంలోనే సీఎం కేసీఆర్ .. గవర్నర్‌ను రిక్వెస్ట్ చేసినట్లు తెలుస్తున్నది. అలాగే పెండింగ్‌లో మరికొన్ని బిల్లులపై కూడా గవర్నర్‌తో కేసీఆర్ చర్చించినట్లు సమాచారం. ఈ సమావేశం దాదాపుగా 20 నిమిషాల పాటు సాగింది. అనంతరం మంత్రులందరితో కలిసి గవర్నర్ గ్రూప్ ఫొటో దిగారు.

# 'మోఖిలా' 'రియల్' మార్క్

మొదటిపేజీ తరువాయి

అమ్మకానికి పెట్టింది. ఈ ప్రాంతానికి ఉన్న ప్రాధాన్యం దృష్ట్యా హెచ్ఎండీఏ లేఅవుట్ లో ప్లాటు కొనుగోలు కోసం ఔత్సాహకులు ఈ వేలంలో పాల్గొని పోటీపడి మరి ప్లాట్లను కొనుగోలు చేస్తున్నారు. రెండవ రోజు గురువారం ఉదయం 30 ప్లాట్లను వేలం నిర్వహించగా, అన్ని ప్లాట్లు అమ్ముడుపోయాయి. ఉదయం జరిగిన వేలంలో గజం ధర అత్యధికంగా రూ.72,000లు పలుకగా, కనిష్టంగా గజం ధర రూ.56,000 వరకు వచ్చింది. మధ్యాహ్నం 30 ప్లాట్ లకు వేలం జరగగా అన్ని అమ్ముడుపోయాయి. మధ్యాహ్నం నుంచి జరిగిన వేలంలో గజం ధర అత్యధికంగా రూ.75,000లు పలుకగా, కనిష్టంగా గజం ధర రూ.56,000ల వరకు వచ్చింది. మొత్తంగా రెండవ రోజు గురువారం మోఖిలలో 60 ప్లాట్ల అమ్మకం ద్వారా రూ.131.72 కోట్ల రెవెన్యూ వచ్చింది. శుక్రవారం మరో 60 ప్లాట్లను ఈ వేలం ద్వారా హెచ్ఎండిఏ విక్రయించనున్నది.

# రేగా ఊసరవెల్లి

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ ఇచ్చిన తెలంగాణలో కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యిండు నువ్వు ఎమ్మెల్యేగా ఉన్నావ్ మళ్లీ కాంగ్రెస్ ఏం చేసింది అని అడుగుతున్నావ్. ఇప్పటివరకు ముఖ్యమంత్రి కేసీఆర్ భద్రాచలానికి చేసింది శూన్యం.ఆలయ అభివృద్ధి అన్నాడు అభివృద్ధి చేయలేదు కరకట్టలు అన్నాడు ఏమి నిర్మించలేదు'' అని పొదెం వీరయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు.



## సాగర్ టికెట్ కోసం జానారెడ్డి కుమారుడు దరఖాస్తు

- ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఎంట్రీ
- జానారెడ్డికి అనారోగ్యం
- అందుకే కొడుకును దించేందుకు రంగం సిద్ధం

**విశాలభారతి, హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీలో టికెట్ల కోసం దరఖాస్తులు ఊపందుకున్నాయి. వివిధ నియోజకవర్గాల్లో టికెట్లు ఆశిస్తున్న నేతలు దరఖాస్తులు పెట్టుకుంటున్నారు. దరఖాస్తుల చేసుకొనేందుకు గడువు సమీపిస్తుండటంతో సీనియర్ నేతలు అప్లై చేసుకుంటున్నారు. తాజాగా జానారెడ్డి కుమారుడు సాగర్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ సీఎల్పీ లీడర్ కుందూరు జానారెడ్డి వచ్చే ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండబోతున్నారా..! అంటే అవుననే సమాధానమే వస్తోంది. ఈ ప్రచారానికి మరింత బలం చేకూరుస్తూ ఆయన కొడుకు జయవీర్ రెడ్డి.. నాగార్జున సాగర్ టికెట్ కోసం గాంధీభవన్‌లో దరఖాస్తు చేస్తున్నారు. వయోభారంతో బాధపడుతున్న జానారెడ్డి.. ఇటీవల కొంత అనారోగ్యానికి గురయ్యారు. కొడుకులను బరిలోకి దింపడానికి ఇదే సరైన సమయమని ఆయన భావిస్తున్నట్లు సమాచారం. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో నాగార్జున సాగర్ నియోజకవర్గం నుంచి బరిలో దిగిన జానారెడ్డి.. BRS అభ్యర్థి నోముల నర్సింహయ్య చేతిలో ఓడిపోయారు. అయితే 2021లో నోముల నర్సింహయ్య చనిపోవడంతో సాగర్ స్థానానికి ఉపఎన్నిక జరిగింది. ఈ ఉపఎన్నికలోనూ బీఆర్ఎస్ అభ్యర్థి, నోముల నర్సింహయ్య కుమారుడు నోముల భగత్ చేతిలో పరాజయం చవిచూశారు జానారెడ్డి. అప్పుడే రాజకీయాల నుంచి రిటైర్మెంట్ ప్రకటించారు. కానీ, రేవంత్రెడ్డి పీసీసీ పగ్గాలు చేపట్టడంతో మళ్లీ పార్టీలో యాక్టివ్ అయ్యారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కాంగ్రెస్ గ్రూపులను సమన్వయం చేయడంలో జానారెడ్డి పెద్దన్న పాత్ర పోషిస్తున్నారు. జానారెడ్డికి జయవీర్, రఘువీర్ ఇద్దరు కుమారులుండగా.. జయవీర్ నాగార్జున సాగర్ నుంచి బరిలోకి దిగుతారని తెలుస్తోంది. ఉపఎన్నిక నాటి నుంచే జయవీర్ సాగర్‌లో పార్టీ లీడర్లు, ప్రజలతో టచ్‌లో ఉంటున్నారు. రఘువీర్ రెడ్డి మిర్యాలగూడలో క్యాంప్ ఆఫీసు ఓపెన్ చేశారు. మిర్యాలగూడలో జరిగే అన్ని కార్యక్రమాల్లో కలిసి పాల్గొంటున్నారు. ఇక 1983లో తెలుగుదేశం పార్టీతో రాజకీయాల్లోకి వచ్చిన జానారాడ్డి.. చలకుర్తి నియోజకవర్గం నుంచి తొలిసారి అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2018లో ఓడిపోయారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న జానారెడ్డి అనేక పదవులు, హోదాల్లో పనిచేశారు. 2014లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆయన సీఎం అవుతారన్న ప్రచారం కూడా జరిగింది. కానీ, ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయింది.

# మహిళలపై దాడి చేయడం మానుకోండి






**బీజేపీ కార్టూన్ పై కవిత కౌంటర్**

**హైదరాబాద్,విశాలభారతి:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బీజేపీపై కీలక వ్యాఖ్యలు చేశారు.ట్విట్టర్ వేదిగా తెలంగాణ బీజేపీ చేసిన ఓ ట్వీట్ పై ఆమె ఘాటుగా రియాక్ట్ అయ్యారు. అయితే వచ్చే అసెంబ్లీ ఎన్నికల కోసం బీఆర్ఎస్ ప్రకటించిన జాబితాలో మహిళలకు తక్కువ సీట్లు కేటాయించినట్లు విమర్శిస్తూ బీజేపీ ట్వీట్ చేసింది. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కవిత ఢిల్లీలో గొంతెత్తినట్లు, తెలంగాణలో నిద్రపోతున్నట్లు కార్టూన్‌ను షేర్ చేసింది. దీనికి 33% రిజర్వేషన్‌పై కవిత మౌనం. బీఆర్ఎస్‌లో మహిళలకు దక్కని న్యాయం అని క్యాప్షన్ ఇచ్చింది. దీనిపై స్పందించిన కవిత బీజేపీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిత్వ హననం చేయడంలో బీజేపీ ఎప్పుడూ ముందు ఉంటుందన్నారు. కాలం చెల్లిన మూస పద్ధతిలో మహిళలలో అవహేళన చేయడం తగదన్నారు. మహిళలు ఉన్నత స్థానానికి చేరుకోవడం బీజేపీ ఓర్వలేక పోతుందా అని ప్రశ్నించారు. మహిళ హక్కుల గురించి మాట్లాడుతున్న వారి గొంతు నొక్కడానికి బీజేపీ చేస్తున్న ప్రయత్నాలు హాస్యాస్పదంగా ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా ఇతరులపై నిందలు వేయడం మానుకొని పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించడానికి కృషి చేయాలని కవిత డిమాండ్ చేశారు.



## వైఎస్సార్టీపీ యువనేత మృతి కన్నీళ్లు పెట్టుకున్న షర్మిళ

**మణుగూరు, విశాల భారతి :** ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం మేకల కుంటకు చెందిన అమన్ అనే వైఎస్సార్ తెలంగాణ పార్టీ యువనేత అకాల మరణం చెందారు. కాగా.. ఆయన మృతదేహానికి పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల నివాళులర్పించారు. ఈ క్రమంలో.. అమన్ మృతదేహాన్ని చూసి.. షర్మిల కంటతడి పెట్టుకున్నారు. అమన్ కుటుంబ సభ్యులను ఓదార్చి.. అతని కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తక్షణ సహాయం కింద అమన్ కుటుంబానికి 3 లక్షలు అందజేశారు.



## సీఎంను కలిసిన కల్వకుర్తి ఎమ్మెల్యే

**అమనగల్లు,విశాలభారతి:** కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ప్రగతి భవన్ లో ముఖ్యమంత్రి కేసీఆర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం తన జన్మదినం ఉన్నందున ముందుగా సీఎం కేసీఆర్ ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్యా దవ్ మాట్లాడుతూ.. సీఎం తనకు అన్ని విధాలాఅండగా ఉంటానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.మరోసారి ఎమ్మెల్యే టికెట్ కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయండి

**ఆధార్ కేంద్రం లేక ప్రజల, ఇబ్బందులు**

**అమనగల్లు,విశాలభారతి:** స్థానికంగా ఆధార్ కేంద్రం లేక అమనగల్లు, తలకొండపల్లి,కడ్తాల్ మాడ్గుల మండలాల ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. కొత్తగా ఆధార్ నమోదు,మార్పులు, చే ర్పుల కోసం ఇబ్బందులు పడుతున్నారు. విధిలేక దూర ప్రాంతాల్లో వున్న కేంద్రాల ల్ వద్దకు వెళ్లి నమోదుచేయించుకుంటున్నారు.నగల్లు పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో వున్న ఆధార్ కేంద్రం సాంకేతిక సమస్య తో మూతబడింది.అంతకుముందు ఎపిజివిబి బ్యాంకులో ఉన్న కేంద్రం కడ్తాల్ ఎపిజివిబి బ్యాంకు శాఖకు మార్చారు.అక్కడకూడా సమస్యతో మూతబడింది.ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం ఆధార్ అప్‌డేట్ చేయించుకునేందుకు, పిల్లలకు కొత్తగా ఆధార్, చేర్పులు, మార్పుల కోసం ప్రజలు,పాఠశాల, కళాశాలలో ఆధార్ అప్డేట్ కోసం విద్యార్థులు
తదితర పాంత్రాల్లోని ఆధార్ కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు.ప్రస్తుతం కల్వకుర్తి నియోజకవర్గంలోని ఐదు మండలాలకు వెల్దండ, కల్వకుర్తి ఒకే ఒక్క ఆధార్ కేంద్రాలు ఉన్నాయి .ఆధార్ కేంద్రాలకు వెళ్లి అందులో పాత జిల్లా పేరు మార్చి కొత్త జిల్లా పేరు ఆప్‌డేట్ చేయించుకోవాల్సి ఉంది. దీంతో ఆధార్ కేంద్రాలలో చేర్పులు, మార్పుల కోసం ప్రజలు ఇబ్బందులు పడాల్సివస్తోంది. జిల్లాకు అనుగుణంగా ఆధార్, రేషన్ కార్డులు తదితరాల చేర్పులు మార్పులు చేయించాలంటే ఇకపై ప్రజలు ముప్పతిప్పలుపడుతున్నారు. నెలలు కావస్తున్నా ఇప్పటివరకు ఆధార్ కేంద్రాలు కార్యరూపం దాల్చలేదని ప్రజలు వాపోతున్నారు.ఈ విధంగా ప్రజలు ఆర్ధికంగా, కాలం వృధా అవుతూ,ఇబ్బందులు పడుత ప్రజల బాధలు అర్థం చేసుకుని త్వరగా మండల కేంద్రంలో నాలుగు ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేస్తూ ప్రజలను బాధలనుండి విముక్తులను చేయాలని కోరుతున్నారు.వృద్ధులు వికలాంగులు సెంటర్ కి వెళ్ళవలసి వస్తే ఒక్కొక్కరికి దాదాపు 300 నుండి1000వరకు ఖర్చు అవుతుంది. ఆధార్ దిగాలంటే50 నుండి 100 రూపాయలు ప్రత్యేకంగా వికలాంగుల కొరకు ఆటో వాళ్లకు 1000 దాక ఖర్చు చేసుకొని వెళ్ళవలసి వస్తుందని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని సత్వరమే ఆధార్ కేంద్రాలను ప్రారంభించి మెరుగైన సేవలందించాలని కోరుతున్నారు.



## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**భువనగిరి టౌన్ ' విశాల భారతి :** గురువారం స్థానిక ఎల్లమ్మ గుడి వద్ద గల ఫంక్షన్ హాల్ భువనగిరి పట్టణం బొమ్మయిపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తల సమావేశం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జిట్టా మల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ కాంగ్రెస్ పార్టీ ఎవరికీ టికెట్ ఇచ్చినా ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్తలు నడుము బిగించి పని చేయాలి అని తెలిపారు ఈ కార్యక్రమం లో మొగలి నర్సిరెడ్డి. కావడి వెంకట్ రెడ్డి. మొగలి మాధవ్ రెడ్డి. దాడిగే జంగోలా యాదవ్. పార్వతి కృష్ణ. దాసరి మధు. దాసరి అజయ్ కుమార్. దాసరి. హరీష్. దాసరి మహేందర్. షానూర్. ఎండీ నజీర్. ఎండీ అసగర్ sk కదీర్. ఎండీ ఇంతియాజ్. నసీర్ ఉద్దీన్. ఎండీ అసగర్ బొమ్మయిపల్లి సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గున్నారు.



## ప్రభుత్వ ఆస్పత్రి నితనిఖీ చేసిన కలెక్టర్

**మహబూబాబాద్ గార్ల, విశాల భారతి :** మహబూబాబాద్ జిల్లా గార్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ ను కలెక్టర్ శశాంక గురువారం సందర్శించారు. హాస్పిటల్ లో వసతులను పరిశీలిస్తూ, పోస్ట్ మార్టం గదిని, డైట్ షెడ్, 108 వాహనం వచ్చేందుకు సి.సి. రోడ్ పనులు చేపట్టాలన్నారు. హాస్పిటల్ పనితీరు మెరుగు పరచేందుకు యంత్రాంగం సమిష్టిగా కృషిచేయాలన్నారు. ఓ.పి. పెంచాలన్నారు. గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ పరీక్షలు నిర్వహించాలన్నారు. బయో మెడికల్ వృధాను గ్రామ పంచాయతీ చెత్తలో కలపరాదన్నారు. డాక్టర్ లు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. హాస్పిటల్ ముందు భాగంలో వాహన రాకపోకలకు మార్పులు చేపట్టాలన్నారు. రోగులను పలకరించారు. వైద్యం అందే తీరును ఆడిగితెలుసుకున్నారు. రోగులతో కలెక్టర్ మాట్లాడుతూ... హాస్పిటల్ సిబ్బంది భోజన సదుపాయాలు కల్పిస్తున్నారా లేదా ఆడిగితెలుసుకున్నారు. అంతకుముందు సీతంపేట నర్సరీ ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి మొక్కలను వినియోగించని తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే నిర్వహణ చేస్తున్న వ్యక్తికి వేతన చేయకపోవడం పనితీరు మెరుగుపరుచుకోవాలన్నారు. కలెక్టర్ వెంట డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, జిల్లా జనరల్ హాస్పిటల్ పర్యవేక్షకులు వెంకట రాములు,గార్ల డాక్టర్ రమేష్, టి.ఎస్.ఎం.ఐ.డి.సి. డీఈ శ్రీనివాస్ తహసీల్దార్ స్వాతి బిందు ఎంపీడీఓ రవీందర్ గార్ల సర్పంచ్ బన్సీ లాల్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రముఖ జంటకు గౌరవ డాక్టరేట్ అవార్డు

**అవార్డు మరింత బాధ్యత పెంచింది.**

**హైదరాబాద్,విశాల భారతి:** సీనియర్ సిటిజన్ దంపతులు సాగరం శ్రీధర్, డాక్టర్ సాగరం గీత సివిల్ సొసైటీలలో వివిధ సామాజిక కార్యకలాపాలకు గాను సన్ రైజ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అవార్డు ను అందుకున్నారు. గోవాలో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వే మెన్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు సాగరం శ్రీధర్, తెలంగాణ సీనియర్ సిటిజన్స్ కాన్ఫిడరేషన్ సెక్రటరీ డాక్టర్ సాగరం గీత ను యూనివర్సిటీ ఘనంగా సత్కరించి అభినందించి గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సేవ చేస్తున్నందుకు సన్ రైజ్ యూనివర్సిటీ గుర్తించి అవార్డు ఇవ్వడం సంతోషంగా ఉందని తెలిపారు. సమాజానికి మరింత సేవ చేసేందుకు ఈ అవార్డు మరింత బాధ్యత పెంచిందన్నారు.



## బోడుప్పల్ కార్పోరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అసర్ల బీరప్ప

- **నియామక పత్రాన్ని అందజేసిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్**

**మేడిపల్లి,విశాలభారతి:**బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆసర్ల బీరప్ప ను నియమిస్తున్నట్లు మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త సుశాంత్ గౌడ్ ప్రకటించారు.ఈమేరకు నియామక పత్రాన్ని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్,నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కార్పొరేటర్ పోగుల నర్సింహ్మారెడ్డిల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆసర్ల బీరప్ప మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ నగర అధ్యక్షుడిగా నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ నాయకులకు,కార్పొరేటర్లకు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేషన్ లో యువతను సమీకరించి యూత్ కాంగ్రెస్ ఆద్వర్యంలో రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిబ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,నగర ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్ గౌడ్, కార్పోరేటర్ తోటకూర అజయ్ యాదవ్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొన్నం తరుణ్ గౌడ్, పక్కీర్ హరినాథ్ రెడ్డి,కుర్రి శివశంకర్,బోడుప్పల్ నగర ఎస్సీసెల్ అధ్యక్షుడు కందుకూరి నవీన్, నాయకులు వీరారెడ్డి,రాపోలు శంకరయ్య,రాపోలు రామస్వామి,రాపోలు ఉపేందర్,శ్రీనివాస్ రెడ్డి,యాదగిరి,బాల్ రెడ్డి,జ్ఞానేశ్వర్,విశ్వం గుప్తా,ఎలగందుల రాములు,మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ళ ప్రశాంత్,యూత్ ఉపాధ్యక్షుడు తోటకూర రాహూల్ యాదవ్ యూత్ నాయకులు పోగుల దీలిప్ రెడ్డి,తోటకూర రాజు యాదవ్,సింగిరెడ్డి రాజురెడ్డి,మేడ్చల్ నియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జ్ గణేష్ నాయక్,రామగళ్ళ నర్సింగ్ రావు పాల్గొన్నారు.

## భర్త వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్య

**ఆమనగల్లు,విశాలభారతి:** భర్త వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆమనగల్లు మున్సిపల్ కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన అలివేలు(35) 6నెలల క్రితం ముల్పురూ ప్రేమ్ కుమార్ (38)ని ప్రేమించి రెండవ వివాహం చేసుకుని, దర్శ నగర్ కాలనీలో తన కూతురు(13)తో పాటు అద్దె ఇంట్లో నివసిస్తున్నారు.ప్రేమ్ కుమార్ తరచుగా తాగి అలివేలును మానసికంగా, శారీరకంగా ఇబ్బందులకు గురిచేయడంతో అలివేలు గురువారం తెల్లవారుజామున ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. అలివేలు ఆత్మహత్య చేసుకున్న విషయం ప్రేమ్ కుమార్ అతని బామ్మర్ది కృష్ణకు తెలపగా, కృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులకు సమాచారం అందించాడు. అలివేలు ఆత్మహత్యకు కారకుడు అయిన ప్రేమ్ కుమార్ పై చర్యలు తీసుకోవాలని మృతురాలి తమ్ముడు కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బలరాం తెలిపారు.



## కాల్వల నిర్వహణ కోసం లష్కర్‌లు పనిచేయాలి

**బాల్కొండ,విశాలభారతి:** వీఆర్ఏలను ఇరిగేషన్ శాఖలో లష్కర్ పోస్టులో సర్దుబాటు చేస్తున్నట్లు సీఎం కేసీఆర్ ఇటివలే ప్రకటించారు. ఇందులో భాగంగా నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు లో నూతనంగా చేరిన లష్కర్లకు, సహయకులకు విధుల నిర్వహణపై ప్రాజెక్టు డిఈఈ గణేష్ అధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు ఆయన మాట్లాడుతూ కాల్వల నిర్వహణ కోసం లష్కర్‌లు పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ చక్రపాణి ,డిఈఈలు గంగాభూషణ్,రఘుపతి, ఏఈఈలు శ్రీనయన, వంశీ,సారిక,రాము తది పాల్గొన్నారు.



## రఘురామ కృష్ణంరాజును సత్కరించిన పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్..

**హైదరాబాద్,విశాల భారతి:** నర్సాపురం పార్లమెంట్ సభ్యులు రఘురామ కృష్ణంరాజు ను ఢిల్లీ లోని క్యాంపు కార్యాలయంలో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు, విశ్రాంత లేబర్ కమీషనర్ రాచపాలెం రఘు, ఎస్.ఆర్.ఆర్.చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ ఎస్.రామచంద్ర రావు, డాక్టర్ చక్రధర్ తదితరులు కలిసి రఘురామకృష్ణ రాజును ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా మురళీమోహన్ రాజు మాట్లాడుతూ ప్రజల యొక్క, ప్రజల కొరకు, ప్రజల కోసం ఏర్పడిన ప్రజాస్వామ్యంలో విలువలు కలిగిన నాయకుడు రఘురామ కృష్ణంరాజు అని కొనియాడారు.పార్టీలకు అంతీతంగా ఎల్లప్పుడూ ప్రజా సంక్షేమం మాత్రమే కోరుకునే నాయకుడు అని అన్నారు. ప్రజల ఆధారాభిమానంతో మళ్ళీ గెలిచి రఘురామ కృష్ణంరాజు పార్లమెంటు లో తెలుగు వాడి గొంతుకను వినిపించాలని ఆకాంక్షించారు.



## బూత్ కమిటీల నియామకం

**ఆర్మూర్, విశాలభారతి:**గురువారం రోజున ఆర్మూర్ ఎమ్మెల్యే పీయూసీ ఛైర్మన్ నిజామాబాద్ బారాస పార్టీ అధ్యక్షులు ఆశన్న గారి జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు బారా స సీనియర్ నాయకులు మీసాల సుదర్శన్ ఎర్రటి మోహన్ ఆధ్వర్యంలో మాయాపూర్, ఉమ్మెడ గ్రామాలలో బూత్ కమిటీ లను వేశారు ప్రతి 60 మందికి ఒకరిని ఎన్నుకున్నారు రాబోయే ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి అధిక మెజార్టీ తీసుకురావాలని నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో అయా గ్రామాల నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆప్' డోర్నకల్ నియోజకవర్గ ఇన్ చార్జి కన్వీనర్ గా సురేష్ బాబు



**మహబూబాబాద్ డోర్నకల్, విశాల భారతి:** ఆమ్ ఆద్మీ పార్టీ డోర్నకల్ నియోజకవర్గం ఇన్చార్జి కన్వీనర్ గా మాలోతు సురేష్ బాబును నియమించినట్లు ఆ పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు శోభన్ బాబు భూక్య తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఆమ్ ఆద్మీ పార్టీలో చురుకుగా పాల్గొని ఉద్యమాలు నిర్వహిస్తూ పార్టీ విద్యార్థి విభాగం సి.వై.ఎస్.ఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా మరియు ప్రస్తుతం ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం సి.వై.ఎస్.ఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేస్తున్న సురేష్ బాబుని పార్టీ రాష్ట్ర నాయకత్వం గుర్తించి డోర్నకల్ నియోజకవర్గం ఎస్టీ రిజర్వుడు అసెంబ్లీ ఇన్చార్జి కన్వీనర్ గా నియమించినందుకు ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు శోభన్ బాబు గారికి అదేవిధంగా పార్టీ రాష్ట్ర ఇన్చార్జి కన్వీనర్ గారికి ధన్యవాదాలు తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో తనకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు తన పదవికి సంపూర్ణ న్యాయం చేసే దిశగా అడుగులు వేస్తానని వారు హామీ ఇచ్చారు. డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధి అంత మాత్రమే ఉందని డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి పాటు పడుతానన్నారు.



## స్కాలర్ షిప్స్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**మహబూబాబాద్ కేసముద్రం, విశాల భారతి:** పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని పీడీఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేష్, కాకతీయ యూనివర్సిటీ కార్యదర్శి కామగోని శ్రవణ్ లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ.. గత మూడు సంవత్సరాల కాలం నుండి తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు 3500 కోట్ల రూపాయల స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయి పడిందని, ఈ పెండింగ్ బకాయిల వల్ల విద్యార్థులకు కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో స్కాలర్షిప్స్, రియంబర్స్మెంట్ సకాలంలో విడుదల చేశారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత స్కాలర్షిప్స్, రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. పూట గడవడం కష్టమైన నిరుపేద కుటుంబంలో పుట్టిన విద్యార్థులకు ఫీజులు కట్టి సర్టిఫికెట్లు తీసుకోవడం తలకు మించిన భారం అవుతుందని గుళ్ళు గోపురాల పేరుతో, యాగాల పేరుతో కోట్ల రూపాయలు ధనాన్ని వృధా చేస్తున్న ప్రభుత్వాలు విద్యార్థులకు నిధులు మంజూరు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నాయని ప్రశ్నించారు. తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూక్య గణేష్, బానోత్ మోహన్, గూగులోతు సందీప్, ఆకుల పవన్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**బాల్కొండ,విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలంలోని బాచెన్ పల్లి, బాబాపూర్, పూరణిపేట్,జాగిర్యాల్,బాబానగర్, పల్లికొండ గ్రామాలకు చెందిన తొమ్మిది మంది లబ్ధిదారులకు రూ.3లక్షల 50వేల 500 విలువగల సీఎం సహాయనిధి చెక్కులను బీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా భీమ్‌గల్ జడ్పిటిసి చౌట్ పల్లి రవి,పార్టీ మండల అధ్యక్షుడు దోనకంటి నర్సయ్య మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ప్రధాన ఆశయంగా ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని తెలిపారు.కార్పొరేట్ హాస్పిటల్ లో చికిత్సలు తీసుకున్నటువంటి వారికి మంత్రి ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని సీఎం సహాయనిధి ద్వారా మంజూరు చేయించారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జడ్పి కోఫ్షన్ మోయిజ్, రైతుబంధు మండల అధ్యక్షుడు శర్మ నాయక్, సర్పంచులు,ఎంపీటీసీలు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**షాద్ నగర్,విశాలభారతి:**షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలపరిధిలోని బొధునంపల్లి గ్రామానికి చెందిన మంద కిష్టమ్మ అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందింది. మృతురాలి అంత్యక్రియలకు జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి 5వేలు, మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ రావు 5వేలు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్ 5వేలు, పిప్పళ్ళ శేఖర్ 3వేల రూపాయలను మృతురాలి కుటుంబసభ్యులకు అందజేశారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ కలమ్మ వెంకటయ్య, మాజీ సర్పంచ్ ఎదిరె అంజయ్య, రాయిచెడ్ ఆంజనేయులు గౌడ్, పిచ్చకుంట్ల వెంకటయ్య, ఇమిడి శ్రీను, బాలకృష్ణయ్య గౌడ్, కుమ్మరి బాల్ రాజ్ , దోమ కిష్టయ్య పాల్గొన్నారు.



## కాంట్రాక్ట్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి

**ఆమనగల్లు,విశాలభారతి:** తెలంగాణ విద్యాశాఖ సమగ్ర శిక్ష, కేజీబీవీ లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం కడ్తాల, తలకొండపల్లి, మాడుగుల, ఆమనగల్లు మండలాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు ఆమనగల్లు మండల విద్యావనరుల కార్యాలయం ముందు ఒకరోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా తెలంగాణ విద్యాశాఖ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ప్రభుత్వం ఇంతవరకు రెగ్యులర్చే యలేదని వారు అన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి వేతన టైం స్కేలు అమలు చేయాలన్నారు. అన్ని రకాల అర్హతలు ఉన్న ప్రభుత్వం తమను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒరిస్సా, హర్యానా, ఢిల్లీ, మహారాష్ట్రలలో సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఆ రాష్ట్ర ప్రభుత్వాలు క్రమబద్ధీకరించిందని వారన్నారు. రూ. 10 లక్షల జీవిత బీమా ఐదు లక్షల ఆరోగ్య భీమా కల్పించి ఆదుకోవాలని అన్నారు. వీరు చేస్తున్నదీక్షకు జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు
తల్లోజు ఆచారి సంఘీభావం తెలిపారు. పిఆర్టియు, యూ టిఎఫ్, ఎస్ టి యు, టిపియూఎస్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు వారికి మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు. అనంతరం ఎంపీడీవో ఫారూఖ్ హుస్సేన్, డిప్యూటీ తాసిల్దార్నా రాయణరెడ్డి, ఎంఈఓ సర్దార్ నాయక్ లకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు షేక్ అహ్మద్, సాయికుమార్, శ్రీశైలం, తిరుపతి, మల్లేష్, శ్రీరాములు, కిషన్, యాదగిరి,లక్ష్మ్య, జితేందర్ రెడ్డి, రవి, విజయ్ కుమార్, శేఖర్, మధు, అమర్, స్వాతి, జంగమ్మ, మంజుల,రతన్, సుల్తానా, స్వప్న, శైలజ, శ్రీదేవి, రమేష్, కవిత, పాధ్యాయ సంఘాల నాయకులు సుదర్శన్, చందర్, ఆంజనేయులు, శ్రీను, వెంకటస్వామి, మల్లయ్య, యాదయ్య, పద్మ, భగవంతు రావు,సురేష్ అంజయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అర్బన్ బరిలో ఆరుగురు

- దరఖాస్తులతో క్యూ
- ఎక్కడా లేని విధంగా అర్బన్‌లో పోటాపోటీగా

**నిజామాబాద్,విశాలభారతి:**కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు అభ్యర్థులు క్యూ కట్టారు. శుక్రవారానికి చివరి తేదీ కావడంతో ఇప్పటి వరకు ఆరుగురు దరఖాస్తులు చేసుకున్నారు. ధర్మపురి సంజయ్, డాక్టర్ శివ ప్రసాద్, మహేశ్ కుమార్ గౌడ్, కేశవేణు, నరాల కళ్యాణ్, తాహెర్‌బిన్ హందాన్‌లు ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకున్న వారిలో ఉన్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని ఏ నియోజకవర్గంలో కూడా ఇంత మంది దరఖాస్తు చేసుకోలేదు. అర్బన్ నుంచి పోటీ ఎక్కువైంది. మరోవైపు అధిష్టానం ఇప్పటికే సర్వేల పేరుతో ఓ క్లారిటీకి వచ్చి ఉన్నది. కానీ ఇప్పుడప్పుడే క్యాండిడేట్ పేరు వెల్లడించేలా లేదు. గతంలో ఇక్కడి నుంచి తాహెర్, మహేశ్‌కుమార్ గౌడ్‌లు పోటీ చేసి ఓడిపోయారు. వీరికి మళ్లీ పార్టీ చాన్స్ ఇచ్చే అవకాశం లేదు. ఇక బీసీలకే ఇక్కడ సీటు ఇస్తామని ముందే ప్రకటించిన నేపథ్యంలో సంజయ్, కళ్యాణ్‌లు ఇద్దరు మున్నూరుకాపులు కాగా, డాక్టర్ శివ ప్రసాద్ పద్మశాలి, కేశవేణు కురమ. సర్వేలననుసరించి ఎవరికి టికెట్ కేటాయిస్తుందేననే ఉత్కంట కొనసాగుతోంది.

## సంగాయిపల్లిలో వివాహిత హత్య

**అమనగల్లు,విశాలభారతి:**తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామ పరిధిలోని సంగాయిపల్లిలో వివాహిత హత్య గురైన సంఘటన చోటుచేసుకుంది.ఇదే గ్రామానికి చెందిన అంతారం కమలమ్మ(42) ను కట్టుకున్న భర్తే అర్ధరాత్రి పదునైన ఆయుధంతో తలపై కొట్టి చంపినట్లు తలకొండపల్లి ఎస్సై వెంకటేష్‌యాదవ్ తెలిపారు. రాములు తాగిన మైకంలో భార్యను చంపి ఉంటాడని, ప్రతిరోజు తాగి ఇంట్లో గొడవపడేవాడని, వీరికి ముగ్గురు కూతుర్లు ఉండగా అందరి వివాహాలు అయిపోయినట్లు తెలిపారు. కేశంపేట మండలంలోని భోజనంపల్లి గ్రామాన్ని చెందిన మృతురాలి కూతురు వడ్డమోని సుజాత ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. భార్యను దారుణంగా హత్య చేసిన సంఘటన స్థలానికి షాద్నగర్ ఏసిపి రంగస్వామి, ఆమనగల్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలించారు.

## పట్నం మహేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ విస్తరణలో భాగంగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి కి సీఎం కేసీఆర్ గనులు,సమాచార శాఖ మంత్రిగా మంత్రివర్గంలో చోటు కల్పించినందుకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రవీందర్ యాదవ్ సీఎం కేసిఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా రాజ్ భవన్ లో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొని పట్నం మహేందర్ రెడ్డికి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.



## జూటా హామీల కెసిఆర్ పతనం ఖాయం

- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జెనవాడే సంగప్ప

**నారాయణఖేడ్,విశాలభారతి:** నారాయణఖేడ్ పట్టణంలోని ఐబి నుండి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టంచిన బిజెపి నేతల అరెస్టు చేశారు. యావత్ భారత దేశంలో అసెంబ్లీ సాక్షిగా అబద్ధపు హామీలు ఇచ్చే ఒకే ఒక్క ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమే అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప ఆరోపించారు. ఎన్నికలు రాగానే అసాధ్యమైన హామీలను కురిపించి, ఒకరిద్దరికి ఇచ్చి మిగతా వారిని ఆశల్లో విహరింప చేసే జిత్తులమారి వ్యక్తి మన రాష్ట్ర ముఖ్యమంత్రి అని ఆయన దుయ్యబట్టారు. 2018 ఎన్నికల ముందు నిరుద్యోగ భృతి హామీ ఇచ్చిన కేసీఆర్ నేటి వరకు ఒక్కరికి కూడా ఇవ్వకపోవడం ఆయన మోసకారితనానికి అద్దం పడుతుందని సంగప్ప అన్నారు. సరిగ్గా ఎన్నికల దగ్గరికి రావడంతో బీసీ బంధు, మైనారిటీ బంధు,బందు దళిత బంధు లాంటి అబద్ధపు, అసాధ్యపు పథకాలు ప్రకటించి రాష్ట్రానికి రాబందుల తయారయ్యారని సంగప్ప మండిపడ్డారు. ఒక్కొక్క ఊరికి కేవలం ఒకరిద్దరికి మాత్రమే పథకాలు ఇచ్చినట్లు చేసి, మిగతా వాళ్ళని మోసం చేస్తున్న విషయాన్ని రాష్ట్ర ప్రజలు గుర్తించారని ఆయన అన్నారు. గతంలో ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్, గృహలక్ష్మి, దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి లాంటి హామీలను అమలు చేయనందుకు నిరసనగా రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు నారాయణఖేడ్లో బిజెపి నాయకులు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసును ముట్టడించారు. ఈ ముట్టడిలో పాల్గొన్న సంగప్ప .విజయపాల్ రెడ్డి రజనీకాంత్ సగణాకర్ పై జై, శివ, రమేష్, సంజు పాటిల్, రాజూ గౌడ్, సాయిరాం లను పోలీసుల అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు.

## పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి

- లబ్ధిదారులకు చెక్కు అందజేసిన కార్పొరేటర్ పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి.



**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ కార్పొరేటర్ పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి గొప్ప వరమని అన్నారు.
పేద మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో ఆత్మ బంధువుగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఆదుకుంటుందని తెలిపారు. అనంతరం లబ్ధిదారులు దాసరి మోహన్ రెడ్డి, కుమారుడు దాసరి కరుణాకర్ రెడ్డి కి రూ. 45,000 చెక్కు అందచేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం పరిచారు ఆపదలో ఆదుకుంటున్న తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కి, మంత్రి మల్లారెడ్డి కి, మేయర్ జక్క వెంకటరెడ్డికి, బిఆర్ఎస్ నాయకులు అంజిరెడ్డి, కి కృతజ్ఞతలు తెలిపారు.



## రాక్షస పాలనను అంతం చేయాలి

- సామాన్య ప్రజలకు న్యాయం జరగలేదు
- కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో సునీల్ కుమార్ రెడ్డి



**బాల్కొండ,విశాలభారతి:**బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రజానిలయంలో నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు.ఈ సమ్మేళనానికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి వేల సంఖ్యలో కార్యకర్తలు తరలి వచ్చారు. కార్య కర్తలంతా కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డిని ఆలింగనం చేసుకుని ముచ్చటించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు సునీల్ కూమార్ రెడ్డి మాట్లాడుతూ నియోజకర్గంలో రాక్షస పాలనను అంతమొందించే బాధ్యతను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తీసుకోవాలని అన్నారు.
తొమ్మిదిన్నర ఏళ్ళలో నియోజకవర్గంలో అభివృద్ధి పేరుతో దోపిడీ జరిగిందని,సామాన్య ప్రజలకు ఎటువంటి న్యాయం జరగలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో శాశ్వతమైన అభివృద్ధి జరిగితే,బిఆర్ఎస్ ప్రభుత్వంలో కమిషన్ల కోసమే పనులు జరిగాయని విమర్శించారు. నియోజవర్గంలోని రాక్షస పాలన తుదముట్టించే బాధ్యత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు.ప్రతి కార్యకర్తకి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ ధర్మ యుద్ధంలో కాంగ్రెస్ పార్టి కార్యకర్తలదే విజయం అని అన్నారు.

**పార్టీలో చేరికలు**

భీమ్‌గల్ మండలం సంతోష్ నగర్ తాండాకు చెందిన బంజార మాజీ సేవా సమితి అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ అభ్యర్థి పాల్య శివ,బిఆర్ఎస్ నాయకులు మాలవత్ ప్రకాష్,భూక్యా బొజ్జ,పాల్య శీను,భూక్య గంగారాం, మాలవత్ రమేష్,పాల్య శేకర్,పాల్య పరుశురాం,భూక్య గంగారాం సునీల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల పార్టి అధ్యక్షులు ,జిల్లా కమిటీ నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

- బోగారం గ్రామంలో రూ. 33 లక్షలు
- నిధాన్ పల్లి గ్రామంలో రూ. 20 లక్షలు
- ఇంద్రపాలనగరం గ్రామంలో రూ. 60 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులు

**రామన్నపేట, విశాల భారతి :** నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గురువారం రామన్నపేట మండలంలోని పలు గ్రామాల్లో వివిధ రకాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. బోగారం, నిధాన్‌పల్లి, ఇంద్రపాల నగరంలో సుమారు రూ. 2 కోట్ల నిధులతో సీసీరోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు, మట్టి రోడ్డు , పంచాయతీల అదనపు గదుల నిర్మాణ పనులు, గౌడ, రజక, ఎస్సీ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. బోగారం, నిధాన్ పల్లి, ఇంద్రపాల నగరం గ్రామాల సర్పంచులు అంతటి పద్మ గుత్తా నర్సిరెడ్డి, కాటేపల్లి సిద్ధమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాలలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి మదర్ డెయిరీ డైరెక్టర్ మందడి ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, టిఆర్ఎస్ మండల కార్యదర్శి పోషబోయిన మల్లేశం, సర్పంచులు ఎడ్ల మహేందర్ రెడ్డి, రేఖ యాదయ్య, కోళ్ల స్వామి ఎంపీటీసీలు గోవు పద్మ తిమ్మాపురం మహేందర్ రెడ్డి ఎండీ ఆమీర్ నాయకులు పాల్గొన్నారు.



## ఓబీ కార్మికులకు ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యం అందించాలి

**జీఎం కు మెమోరండం అందించిన ఐఎన్టీ యూసీ నాయకులు**

**మణుగూరు, విశాల భారతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు ఏరియా సింగరేణి కాలరీస్ లో మహాలక్ష్మి, దుర్గా, వీపీఆర్ ఓ బీ కంపెనీలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కంపెనీ యాజమాన్యం చెల్లించే మస్టర్ కు వైద్య ఖర్చులకు రూ.1011 చెల్లిస్తున్నారు. పెరిగిన వైద్య ఖర్చుల నేపథ్యంలో కంపెనీ వారు చెల్లిస్తున్న డబ్బులు ఎటూ సరిపోవడం లేదన్నారు. సింగరేణి ఏరియా ఆస్పత్రిలో వైద్య సేవలందించే విధంగా ఓబీ కార్మికులకు ఆస్పత్రి పుస్తకాలు అందించాలని కోరుతూ ఐఎన్ టీ యూసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ త్యాగరాజన్, బ్రాంచ్ ఉపాధ్యక్షులు వెలగపల్లి జాన్, గౌరవ సలహాదారు పుచ్చకాయల శంకర్ ల ఆధ్వర్యంలో ఎస్ ఓ టూ జీ ఎం కృష్ణయ్య కు గురువారం జీఎం ఆఫీస్‌లో మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎన్ టీ యూ సీ నాయకులు మాట్లాడుతూ ఓబీ కాంట్రాక్ట్ కార్మికుల వయసుకు మించిన శ్రమ చేస్తూ సింగరేణిని లాభాల బాట పట్టిస్తూ కొందరు అనారోగ్యంతో బాధపడుతున్నారని అన్నారు. వచ్చిన నెల వారి కొద్ది పాటి జీతాలను ఆస్పత్రులకు ఖర్చు పెడుతూ అప్పుల పాలవుతూ ఆర్థిక ఇబ్బందులూ పడుతున్నారనీ వివరించారు. విపరీతంగా పెరిగిన వైద్య ఖర్చులకు డబ్బులు పెట్టలేక ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓబీ కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబ సభ్యులను, వారి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని వారికి సింగరేణి కంపెనీ ఆస్పత్రిలో వైద్యం చేయించుకునే విధంగా పుస్తకాలు అందించాలని కోరారు. స్పందించిన ఎస్ ఓ టూ జీఎం ఉన్నతాధికారులతో చర్చించి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సామా శ్రీనివాసరెడ్డి, నామా వెంకటేశ్వర రావు, రాజలింగు, ఉప్పన్న, ప్రశాంత్, శ్రీధర్, నగేష్ నాయుడు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనాథలకు సేవ చేసేందుకు ముందుకు రావాలి

**ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**



**కోదాడ, విశాల భారతి:** 'శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల స్వచ్ఛంద సంస్థ' సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. 15 ఏండ్లుగా దివ్యాంగులను, అనాథలను చేరదీసి సేవ చేయడం గొప్ప విషయమన్నారు. గురువారం వసంతపురం గ్రామ సర్పంచ్ పులిగండ్ల శ్రీనివాసరావు, జానకి దంపతులు అనాథ పిల్లలకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేడుకల పేరుతో డబ్బు వృధా చేయకుండా అనాథలకు చేయూతనిచ్చేందుకు దాతలు ముందుకు రావాలన్నారు. మానసిక వికలాంగులను అనాథలను చేరదీసి సేవ చేస్తున్న శనగల రాధాకృష్ణ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు శనగల జగన్ మోహన్ ను సంస్థ సిబ్బందిని ఈ సందర్భంగా వారు అభినందించారు. అనాథాశ్రమానికి తన వంతు సహాయ సహకారాలు తప్పక అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింత కవిత రాదా రెడ్డి, మేకల వెంకట్రావు, పోటు రంగారావు, తీగల కరుణాకర్, రఘు, యూత్ అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యారంగ సమస్యల పై అలుపెరగని పోరాటాలు

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు**

**మహబూబాబాద్, తొర్రూర్, విశాల భారతి :** దేశంలో, రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ సమరశీల పోరాటాలు నిర్వహిస్తోందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు అన్నారు. ఎస్,ఎఫ్ ఐ తొర్రూర్ మండల 2వ మహాసభకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ... ఈ దేశంలో మతోన్మాద శక్తులు విద్యాను కాషాయీకరణ చేయడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. దానిలో భాగంగానే ఈ దేశంలో జాతీయ విద్యా విధానాన్ని ప్రవేశ పెడుతున్నారు అని అన్నారు. జాతీయ నూతన విద్యావిధానం అమలు జరిపితే ఈ దేశంలో ప్రభుత్వం చేతులలో ఉన్న విద్యా కార్పొరేట్ల చేతులలోకి వెళ్తుంది అన్నారు. ప్రభుత్వం యూనివర్సిటీల మనుగడకు పెను ప్రమాదం ఉంది అన్నారు. రాష్ట్రంలో విద్యా రంగ సమస్యల గురించి పట్టించుకునే నాదుడే కరువు అయ్యారని అన్నారు. రాష్ట్రంలో కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలో ఫీజులను నియంత్రిమచడంలో ప్రభుత్వం విఫలమైంది అన్నారు. తొర్రూర్ మండలంలో పాఠశాలలకు సరైన భవనాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు. తొర్రూర్ మండల కేంద్రంలో కాలేజీ హాస్టళ్లకు సొంత భవనాలు లేవు అన్నారు. వెంటనే ప్రభుత్వం జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అమీర్, నాయకులు ప్రవీణ్, అఖిల్, యాకన్న, అనిల్, ఈశ్వర్, వినయ్ మహెష్, వనజ, మహేశ్వరి అఖిల పాల్గొన్నారు.

## పేదలందరికీ సంక్షేమ పథకాలు

**ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్**



విశాల భారతి, అడ్డగూడూరు : తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు రాష్ట్రంలోని పేదలకు, రైతులకు, బడుగు బలహీన వర్గాల వారందరికీ అందుతున్నాయని ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. గురువారం అడ్డగూడూరు మండల కేంద్రంలో ఎమ్మెల్యే కల్యాణ చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు నిర్మించుకునే వారికి మంచి అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడుర్ ఎమ్మార్వో శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ సత్తయ్య అంతిమయాత్రలో పాల్గొన్న తీన్మార్ మల్లన్న



**మేడ్చల్,విశాలభారతి:** మండలంలోని మూడు చింతలపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ సత్తయ్య మృతి చెందాడని విషయం తెలుసుకున్న తీన్మార్ మల్లన్న సత్తయ్య అంతిమయాత్రలో పాల్గొని అతని పాడే మోశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.



## ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోండి

**వాజేడు, విశాల భారతి :** ములుగు జిల్లా వాజేడు మండలంలో 18 సంవత్సరాలు పైబడిన యువతి యువకులు ఓటు హక్కు కోసం దరఖాస్తులు చేసుకోవాలని వాజేడు తహసీల్దార్ శ్రీనివాస్ ఓ ప్రకటనలు తెలిపారు. ఈనెల 25, 26 తారీకుల్లో ఓటు హక్కు కోసం దరఖాస్తులు చేసుకోవడం కోసం ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఆయన తెలిపారు. ఈ సదా అవకాశాన్ని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువతి యువకుడు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# మన మహిళలు దేశానికి ఆదర్శం

- దేశంలో డ్వాక్రా సంఘాలను బలోపేతం మనవారే..
- మహిళలు పారిశ్రామికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
- పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పాలకుర్తి, విశాల భారతి :** మన మహిళలు దేశానికే ఆదర్శం అని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గురువారం పాలకుర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు సంబంధించి 6 గ్రామైక్య సంఘాల మహా సభలు పాలకుర్తి లోని ఓ ఫంక్షన్ హాలులో జరిగాయి. ఈ మహా సభలకు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎర్రబెల్లి ట్రస్టు చైర్ పర్సన్ మంత్రి సతీమణి ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు విశిష్ఠ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడారు. మహిళలు పారిశ్రామిక వేత్తలు గా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే, ఆ కుటుంబం సమాజం గ్రామం రాష్ట్రం దేశం ప్రపంచమే బాగుపడుతుందని అన్నారు. తెలంగాణకు ముందు కేవలం 600 కోట్ల మేర రుణాలు అంద చేయగా ఇవ్వాళ సీఎం కెసిఆర్ నేతృత్వంలో 20 వేల కోట్ల రుణాలు అంద చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో 4 లక్షల 50 వేలకు పైగా సంఘాలు, 45 లక్షలకు పైగా సభ్యులు ఉన్నారని చెప్పారు. రాష్ట్రంలో 18 ఏళ్లు నిండిన దాదాపు ప్రతి మహిళ డ్వాక్రా సంఘాల లో సభ్యులుగా ఉన్నారన్నారు. మహిళలు కేంద్రంగా వారే లబ్ధిదారులు గా సీఎం కెసిఆర్ అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటి ఈ పరిస్థితులకు కారణం సీఎం కేసీఆర్ వచ్చాక మహిళాభివృద్ధిలో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందని మంత్రి అన్నారు. మహిళలు బాగుపడితేనే దేశం రాష్ట్రం బాగుపడుతుందని చెప్పారు. మహిళలు తమ అభివృద్ధి కోసం ఎవరు ఏమి చేస్తున్నారో పరిశీలించాలని వాటన్నిటిని విశ్లేషించుకొని రానున్న కాలంలో సీఎం కేసీఆర్ కు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళా సంఘాలకు ఐదు కోట్ల రూపాయల విలువైన రుణాలను అందజేశారు అందుకు సంబంధించిన చెక్కుని ఆయా మహిళా సంఘాలకు మంత్రి ఎర్రబెల్లి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల పాలక వర్గ సభ్యులు వివిధ సంఘాల సభ్యులు ఆయా శాఖల అధికారులు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అజాత శత్రువు అంజయ్య రావయ్యా

**ఆప్యాయంగా పలకరించిన కేసిఆర్.**



**షాద్ నగర్,విశాలభారతి:** రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో షాద్ నగర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మరోసారి అవకాశం కల్పించిన బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును ఎమ్మెల్యే ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గురువారం మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసిఆర్ అంజయ్యయాదవ్ ను చూసి రావయ్యా అజాత శత్రువు అంటూ పలకరించారు. కష్టపడి పనిచేయాలని, అనునిత్యం ప్రజలలో ఉండాలంటూ నీ మంచితనం మళ్ళీ నిన్ను గెలిపిస్తుందని అన్నారు.



# అవినీతి రహిత సమాజమే లక్ష్యం

**డాక్టర్ అంజి యాదవ్**

**కోదాడ, విశాల భారతి :** 'తన జీవితం ప్రజాసేవకే అంకితం, అవినీతి రహిత కోదాడే లక్ష్యంగా కోదాడ నియోజకవర్గం మొత్తం పర్యటిస్తున్నాను' అని డాక్టర్ అంజి యాదవ్ అన్నారు. గురువారం 'మన ఊరు మన గడప' అనే కార్యక్రమంలో భాగంగా కోదాడ పట్టణ ప్రధాన రహదారిలో భారీ జనసందోహం ముందుకు కదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో గత ఐదేళ్లలో జరిగిన అవినీతి అక్రమాలు ప్రజలు చూస్తున్నారు అని అన్నారు. ఇంకా గ్రామాలలో ప్రభుత్వ పథకాలు అందక ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడుతూ పిల్లల్ని స్కూలుకు కూడా పంపించలేని వారు నియోజకవర్గంలో కోకొల్లలుగా ఉన్నారని అన్నారు. అధికార పార్టీ అసమ్మతి నాయకులు, ప్రతిపక్ష పార్టీ నాయకులు ఎన్నికలు వస్తున్నాయంటే సీటు మీద ఉన్న ప్రేమ ప్రజల సమస్య మీద కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారు ఎక్కడైనా కోదాడ నియోజకవర్గ సమస్యలపై గలమెత్తిన చరిత్ర గాని దాఖలాలు గాని లేవని అన్నారు. ప్రజలు గమనిస్తున్నారు. ప్రజలు చైతన్యవంతులు అవుతున్నారు ఎలాంటి వాళ్ళు అధికారంలోకి వస్తే నియోజకవర్గం బాగుపడుతదో వారికి బాగా తెలుసని అన్నారు. నియోజకవర్గంలో కొత్త తరాన్ని యువతను కోరుకుంటున్నారని అన్నారు. రాబోయే రోజులలో జరిగే ఎన్నికలలో నియోజకవర్గ నుంచి పోటీ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ నాయుడు దేశనేని, తోట కమలాకర్, వినయ్, శ్రీకాంత్, వెంకన్న, బండి గోపి, పవన్, గుంజ నవీన్, మొండితోక బాబు, జానకి రాములు, బాలు, శ్రీవాణి, వీరలక్ష్మి, సునీత, రమణ, గౌతమి తదితరులు పాల్గొన్నారు.





# ఇందిరాపార్క్ మహాధర్నాను సక్సెస్ చేయండి

- ఐఎఫ్టీయూ జాతీయ ఉపాధ్యక్షుడు బి.ప్రదీప్

**సూర్యాపేట, విశాల భారతి :** ఆర్ఎస్ఎస్, బీజేపీ మోడీ ప్రభుత్వం, జాతీయత, దేశభక్తి అని చెపుతూనే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ,అమ్మకానికి పెడుతుందని, దేశ సంపదను బడా కార్పోరేట్ సంస్థలు లూటీ చేయడానికి గేట్లు బార్లా తెరిచిందని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్,స్కీమ్ వర్కర్ లను పర్మినెంట్ చేయకుండా,శ్రమ దోపిడీకి గురి చేస్తుందని,నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి కార్మిక వర్గాన్ని నయా వంచనకు గురిచేస్తుందని, ఈ విధానాలకు నిరసనగా రాష్ట్ర కేసిఆర్ ప్రభుత్వం ఐదు ఇంద్రస్ట్రియల్ ఎంప్లాయిస్ షెడ్యూల్స్ జీ ఓ గెజిట్ లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు,ఆగస్టు 29 న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నాను నిర్వహిస్తున్నామని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు)జాతీయ ఉపాధ్యక్షుడు కామ్రేడ్ బి.ప్రదీప్ తెలిపారు. ధర్నాలో అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గడిచిన తొమ్మిది సంవత్సరాల మోడీ పాలన మొత్తం ప్రజా,రైతు,కార్మిక వ్యతిరేక విధానాలనే కొనసాగించిందని,స్వదేశీ విధానాన్ని అమలు చేస్తామని చెప్పిన మోడీ,విదేశీ విధానాన్ని వేగవంతం చేశాడని అన్నారు. రైతుల సబ్సిడీలు రద్దుచేసిందని,ఎరువులు, పురుగు మందులు, విత్తనాల కల్తీ ఎన్నడూ లేని విధంగా పెట్రోల్,డీజిల్, గ్యాస్, సిలిండర్ ధరలను విపరీతంగా పెంచిందని సామాన్యులు, మధ్యతరగతి పేదలు, కష్టజీవులు, కార్మికులు పెద్ద ఎత్తున ఆర్థిక భారాలకు గురయ్యారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్, కామళ్ళ నవీన్, గంటా నాగయ్య, కొంగరి సాయిరాం,కునుకుంట్ల సైదులు, నర్సింహా, నాగేష్, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు పింఛన్ ఇవ్వాలి

- ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి క్రిస్టఫర్



**రామన్నపేట, విశాల భారతి :** తెలంగాణ ఉద్యమకారులకు రూ. 25,000 పింఛన్ ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి క్రిస్టఫర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన రామన్నపేట మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేకమంది ఉద్యమకారులు బలిదానాలు, వీరోచితమైన పోరాటాలు చేసి జైలు జీవితాలను కూడా లెక్కచేయకుండా రాష్ట్రాన్ని సాధిస్తే నేటికీ తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆషామాషీగా రాలేదని, అదొక చరిత్రాత్మక ఘట్టం అన్నారు. తెలంగాణ ఉద్యమకారులు ఆర్థికంగా చితికిపోయారని,వారిని పింఛన్ ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఆనాటి ఉద్యమ నాయకుడు కేసీఆర్ ఆదేశాలతో ఆనాటి నుండి ఈనాటి వరకు ఉద్యమకారులు పనిచేశారని , సీఎం కేసీఆర్ ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జార్ఖండ్ రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం ఉద్యమకాలను గుర్తించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకాలకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తుందని, మన రాష్ట్రంలో ఎందుకు పట్టించుకుంటలేరో అర్థం కావడం లేదని అన్నారు ఇప్పటికైనాప్రభుత్వం ఉద్యమకారులను తెలంగాణ సమరయోధులుగా గుర్తించి పింఛన్‌తో పాటు, 400 గజాల ఇంటి స్థలం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, బీసీ రుణాల లాంటి వాటిలో ప్రభుత్వం నియమించే నామినేటెడ్ పోస్టులు అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.



# ఉద్యమకారులను చిన్నచూపు చూస్తే సహించం

- ఉద్యమకారుల సంఘం రాష్ట్ర నాయకుడు అల్లాబాబు

**తొర్రూరు, విశాల భారతి :**

తెలంగాణ ఉద్యమకారులను విస్మరిస్తే ఉపేక్షించేది లేదని తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర నాయకులు భౌరిశెట్టి అల్లా బాబు అన్నారు. గురువారం స్థానిక పట్టణ కేంద్రంలో ఉద్యమకారుల సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ మలి దశ ఉద్యమంలో 14 ఏండ్లు నిరంతరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను 9 ఏండ్లుగా కనుమరుగు చేయడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర పాలకుల అవినీతి కూరల్లో నుండి తెలంగాణ ప్రాంతాన్ని రక్షించాలని నీళ్లు నిధులు నియమకాలు అంటూ సాగిన ఆత్మగౌరవ పోరాటంలో పాల్గొని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించే వరకు నిస్వార్థంగా నిజాయితీగా నిబద్ధతగా పనిచేసిన ఉద్యమకారుల త్యాగాలను పక్కనపెట్టి తెచ్చిన తెలంగాణ "ఈనకాచి నక్కల పాలైన చందంగా"ఉందని వారన్నారు. తెలంగాణలో అధికారం చేపట్టిన తెలంగాణ రాష్ట్ర సమితి ఉద్యమకారుల సంక్షేమాన్ని తుంగలో తొక్కి మేము ఎక్కిందే గుర్రం ఏలింది రాజ్యం అనే విధంగా పరిపాలన కొనసాగిస్తూ ఉద్యమకారుల కుటుంబాలకు ఉద్యమకారులకు తీరని అన్యాయం చేశారని ఆయన తెలిపారు. ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ ఉద్యమకారుల గుర్తించి ప్రతి ఉద్యమకారుడికి ఫ్రీడమ్ ఫైటర్ పెన్షన్ 15 నుంచి 25 వేల వరకు ఇవ్వాలని ఉద్యమకారుల సంక్షేమ బోర్డుని ఏర్పరిచి ప్రతి కుటుంబానికి 10 లక్షల ఉద్యమ బందును ప్రకటించాలని ఉద్యమకారుల కుటుంబంలో చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగాన్ని కల్పించాలని ఉద్యమకారులకు హెల్త్ కార్డులు రైల్వే పాస్ బస్సులను కూడా జారీ చేయాలని వారు తెలిపారు. లేనియెడల యావత్ తెలంగాణ ఉద్యమకారులను ఏకం చేసి రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ సంఘం జిల్లా నాయకులు వాసిరెడ్డి నరసింహారెడ్డి గుద్దేటి మల్లయ్య ముద్దసాని వెంకటేశ్వర్లు పల్లె సర్వయ్య గాద గాని రమేష్ పంతం సురేందర్ జాటోత్ అమల తాళ్ల మల్లయ్య కేదారి తదితరులు పాల్గొన్నారు.

# తారప్రసాద్ సేవలు ప్రశంసనీయం

**న్యాయమూర్తి వెంకటేశ్వర్లు**



మణుగూరు, విశాల భారతి : మణుగూరు మండలం, ఉడతనేనీ నగర్ గ్రామంలో 'నేను సైతం సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆర్గనైజేషన్' వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య తారప్రసాద్ దంపతులు 'అమ్మ నాన్న వృద్ధాశ్రమం ను నిర్వహిస్తున్నారు. జాతీయ వయో వృద్ధుల సీనియర్ సిటిజన్ దినోత్సవం ను పురస్కరించుకొని, మండల న్యాయ సేవ సాధికార సంస్థ ఆద్వర్యంలో మణుగూరు జడ్జి వెంకటేశ్వర్లు గురువారం సందర్శించారు. వృద్ధుల యోగ క్షేమాలు, కుటుంబ నేపధ్యం,వృద్ధాశ్రమం నందు కల్పిస్తున్న సేవలు తదితర అంశాలపై వృద్ధులతో ప్రేమ ఆప్యాయత అనురాగ పూర్వకముగా పలకరించారు. అనంతరం వారు వృద్ధులకు పాలు, పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు, అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేను సైతం సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆర్గనైజేషన్ ద్వారా వృద్ధాశ్రమం నెలకొల్పి నిర్వహిస్తూ ఉన్న తారప్రసాద్ సేవలు ప్రశంసనీయం అని కొనియాడారు. కుటుంబ సభ్యుల ఆధరణ కరువై అనాధలుగా మారీ, ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్న వారిని ప్రతీ ఒక్కరూ అక్కున చేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మేదరమెట్ల శ్రీనివాస రావు, సభ్యులు అమృత లూరి, రామ మోహన్ రావు, పోషం భాస్కర్, రావు, మధుసూధన్ రావు, అంకం, సర్వేశ్వరా రావు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# వరద బాధితులకు 'బయ్యారం మిత్ర బృందం' చేయూత

**మహబూబాబాద్, విశాల భారతి :** ఇటీవల ములుగు జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు కొన్ని ప్రాంతాలు ముంపునకు గురై కూడు, గూడు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలను చూసి చలించిన మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలానికి చెందిన కొందరు యువకులు "బయ్యారం మిత్ర బృందం" పేరుతో గురువారం చేయూత నందించారు. ములుగు జిల్లా ఏటూరి నాగారం మండల కేంద్రంలో కొండాయి, చింతల్ పాడు పరిధి ఎంపీటీసీ దేవేందర్ ఆధ్వర్యంలో సర్వం కోల్పోయిన కుటుంబాలకు 60 బస్తాల బియ్యం, 60 కేజీలా మంచి నూనె, 60 కేజీలు కందిపప్పు, 60 కేజీలు ఉప్పు పాకెట్స్, 60 కేజీల ఉల్లిగడ్డలు, 60 కేజీల ఉప్మా రవ్వ, 60 సేమియా పాకెట్స్ అందించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ బయ్యారం మిత్ర బృందం సభ్యులు గత మూడేండ్లుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. అందులో భాగమే ఈ రోజు ములుగు వరద బాధితులకు రూ. 1లక్ష విలువగల రైస్ బ్యాగ్ లు నిత్యావసర వస్తువులు అందించినందుకు బయ్యారం మిత్ర బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్ర బృందం సభ్యులు తుడుం రాజేష్, చల్లా గోవర్ధన్, కొమిరె జనార్ధన్, శెట్టి థామస్, మందుల గణేష్, ఎచ్చు రమేష్, జినక లక్ష్మణ్, చంటి, సోమవరపు రవి, మంద ఉమేష్, పోతురాజు రాజశేఖర్, మరికంటి నరేష్, పోతురాజు కృష్ణ, మట్టే రాజేష్, బానోత్ దేవేందర్ నాయక్, మబ్బు ప్రశాంత్, నందిపాటి సురేష్,కేదాస్ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రయాన్-3 సక్సెస్‌లో భాగమవ్వడం గర్వంగా ఉంది

**ఇస్రో సైంటిస్ట్ బానోత్ రమేశ్**



**తొర్రూరు, విశాల భారతి :** చంద్రయాన్ -3 సక్సెస్ లో నేను కూడా పాలుపంచుకోవడం ఎంతో గర్వంగా ఉందని ఇస్రో కమ్యూనికేషన్ విభాగంలో పనిచేస్తున్న శాస్త్రవేత్త భానోత్ రమేష్ సంతోషం వ్యక్తం చేశారు. బుధవారం ఇస్రో సంస్థ ఆధ్వర్యంలో చంద్రయాన్ -3 విక్రమ్ ల్యాండ్ రోవర్ చంద్రమండలం దక్షిణ భాగంలో విజయవంతంగా ల్యాండ్ చేసిన సందర్భంగా ఈ విజయంలో మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం కంటాయపాలెం గ్రామం కస్నా తండాకు చెందిన రైతు బానోతు నరసింహ 2వ కుమారుడు బానోత్ రమేష్ ను చరవాని ద్వారా విలేకరులు వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ చంద్రయాన్ 3 ప్రయోగం సందర్భంగా ఇస్రోలోని ప్రధాన శాస్త్రవేత్తలతో కలిసి నేను కూడా పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఇస్రోలో గత ఏడు సంవత్సరాలుగా కమ్యూనికేషన్ విభాగంలో పనిచేస్తున్నానని తెలిపారు. నన్ను కమ్యూనికేషన్ విభాగంలో ఉద్యోగం ఇచ్చి సహకరించిన ఇస్రో సంస్థ యజమాన్యానికి శాస్త్రవేత్తలకు సహచర ఉద్యోగులకు.. ముఖ్యంగా ఇంత ఎత్తు ఎదగడానికి కారణమైన నా తల్లిదండ్రులు నరసింహ, కమలమ్మ, మా సోదరుడు భాస్కర్ కు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.



# ఎమ్మెల్యే 'చిరుమర్తి' కి అభినందనల వెల్లువ

**నార్కట్ పల్లి, విశాల భారతి:** నకిరేకల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కేసిఆర్ చిరుమర్తి లింగయ్య ని ప్రకటించిన సందర్భంగా నార్కట్ పల్లి లోని క్యాంపు కార్యాలయం వద్ద నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు వివిధ వర్గాల ప్రజలు, పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాపై నమ్మకంతో నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి ధన్యవాదాలు నా వెంట ఉండి అనుక్షణం నాతో నడిచిన ప్రతి కార్యకర్తలను నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటానని నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునేలా నియోజకవర్గాన్ని అభివృద్ధిలో మరింత ముందంజలో ఉంచేందుకు కృషి చేస్తానని రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించాలని కోరడం జరిగింది.



# గొల్ల, కురుమల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

**బెల్లంపల్లి,విశాలభారతి:** గొల్ల, కురుమల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని బెల్లంపల్లి ఏ ఎం సి చైర్మన్ బోనగిరి నిరంజన్ గుప్తా అన్నారు. గురువారం మండల కేంద్రంలో భీమిని గ్రామానికి చెందిన 6 వ్యక్తులకు 6 యూనిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గొల్ల, కురుమలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఆలోచనతో దేశంలో ఎక్కడా లేని విధంగా గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. సామాజికంగా యాదవ, కురుమలు అత్యధిక జనాభా కలిగి ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వాలు యాదవులను పట్టించుకోలేదని, కేవలం ఓటు బ్యాంకు గా మాత్రమే చూశారని విమర్శించారు. యాదవ, కురుమల అభివృద్ధికి ఎంతో తోడ్పాటనందిస్తున్న సీఎం కేసీఆర్ కు యాదవ, కురుమల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పోతురాజుల రాజేశ్వరి లక్ష్మణ్, జడ్పీటీసీ గంగక్క, ఇంచార్జి పశు వైద్యాధికారి హారిక తదితరులు పాల్గొన్నారు.



# పోదెం వీరయ్య అవాకులు చెవాకుల మానుకో..

**ప్రభుత్వ విప్ పోదెం వీరయ్య**

**భద్రాచలం, విశాల భారతి :** ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోదెం వీరయ్య ఓడిపోతామనే భయంతో దిక్కుతోచక అవాకులు, చెవాకులు పేలుతున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. గురువారం భద్రాచలంలోని హరిత టూరిజంలో , ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధు, భద్రాచలం నియోజకవర్గ బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ శ్రీ తెల్లం వెంకటరావు లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ రూ. 2200 కోట్లతో కరకట్ట నిర్మాణం చేయాలని ప్రతిపాదనలు మా పార్టీ చేసిందని కానీ నిపుణుల కమిటీ అభ్యంతరాలు వ్యక్తం చేశారని ఆయన తెలిపారు. కరకట్టలకు శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో తమ అభ్యర్థి తెల్లం వెంకట్రావు ను గెలిపిస్తే భద్రాచలం నియోజకవర్గ పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని అన్నారు. గత ప్రభుత్వాల కంటే గొప్పగా తాము అభివృద్ధి చేస్తున్నామని, ఇంటింటికీ త్రాగు నీటిని అందిస్తున్నాము. ఇప్పటి వరకు నీవు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఏమిటి అని స్థానిక ఎమ్మెల్యే ని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో ఖచ్చితంగా భద్రాద్రి జిల్లాలో 5 స్థానాలు గెలుస్తాం అని ధీమా వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాత మధు మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్ కి కడుపు మంటగా ఉందన్నారు. అధికార కార్యక్రమంలో కూడా రాజకీయాలు చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. కావాలని ఆటంకాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. అధికారులు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేశారని, ఏదైనా పొరపాట్లు జరిగితే తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధికారిక కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించకపోతే ఎలా అని, ఇది చాలా బాధాకరం అని ఎమ్మెల్యే ని ఉద్దేశించి మాట్లాడారు . యాదాద్రి తరహాలోనే భద్రాద్రిని అభివృద్ధి చేస్తామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో తెల్లం వెంకట్రావుని గెలిపించాలని కోరారు . తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇద్దరు ఎమ్మెల్యేలు ప్రభుత్వ సహకారం తీసుకోకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకుండా కాలయాపన చేశారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



# బీజేపీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముట్టడి

**పాలకుర్తిలో ఉద్రిక్తత.. బీజేపీ నాయకుల అరెస్ట్**

**పాలకుర్తి, విశాల భారతి :** పేదలకు డబుల్ బెడ్ రూమ్ లు వెంటనే శాంక్షన్ చేయాలని, దరఖాస్తు చేసిన ప్రతి కుటుంబానికి గృహలక్ష్మి ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మండల బీజేపీ ఆధ్వర్యంలో పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌ను ముట్టడించారు. మెరుపువేగంతో సుమారు వందమంది బీజేపీ నాయకులు క్యాంపు ఆఫీస్ లోపలికి చొచ్చుకపోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ ఉద్రిక్త ముట్టడి కార్యక్రమంలో బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమాన్ , జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము గౌడ్ దొంగరి మహేందర్ జిల్లా కార్యదర్శి ఝున్సీ జిల్లా అధికార ప్రతినిధి గడ్డం నరేందర్ , పాలకుర్తి మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, పాలకుర్తి మండల ప్రధాన కార్యదర్శి కడుదుల నిరంజన్ , పట్టణ అధ్యక్షులు దుంపల సంపత్ తొర్రూరు మండల అధ్యకుడు బచ్చు సురేష్ రాయపర్తి మండల అధ్యక్షుడు వడ్లకొండ రవి, దేవరుప్పుల మండల అధ్యకుడు బాగాల నవీన్ రెడ్డి, కొడకండ్ల మండల అధ్యక్షుడు పులిగిల్ల ఉపేందర్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన కార్యవర్గలు ఎన్నిక

**ఆర్మూర్, విశాలభారతి:** గురువారం నందిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద. మహిపాల్ అధ్వర్యంలో నూతన కార్యవర్గాలు ఎన్నుకోవడం జరిగింది నందిపేట్ మండలంలోని లక్కంపల్లి సిహెచ్ కొండూరు గ్రామాలలో నూతన కార్యవర్గాలు ఎన్నుకొని పార్టీని పటిష్టం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పెంట. ఇంద్రుడు, వైయస్ గంగాధర్, ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బైండ్ల ప్రశాంత్, యువజన నాయకులు నిఖిల్ నందిపేట్ కాంగ్రెస్ అధ్యక్షులు ఫిరాజి, సంజీవ్, వినీల్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

# పాలేరు అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**కాంగ్రెస్ అభ్యర్థిగా వస్తా ఆశీర్వదించండి రాయల నాగేశ్వరరావు**



**పాలేరు, విశాల భారతి :** పుట్టింది పెరిగింది పాలేరు లోనే కాంగ్రెస్ పార్టీ నుంచి అభ్యర్థి గా దరఖాస్తు చేస్తున్న పార్టీ టిక్కటి ఇస్తుందని.. ప్రజలు ఆశీర్వదించాలని పాలేరు టీ పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరావు అన్నారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నాలుగు మండలాల నుండి నాయకులు, కార్యకర్తలతో సుమారు రెండు వందల కాన్వాయ్ తో కాంగ్రెస్ పార్టీ పాలేరు శాసనసభ్యులుగా దరఖాస్తు చేసేందుకు హైదరాబాద్ గాంధీ భవన్ కు బయలుదేరారు. మీడియాతో మాట్లాడుతూ నా పుట్టు పూర్వం ఇక్కడేనని మీ సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని పార్టీ కోసం పనిచేస్తున్న.. నా సేవలను గుర్తించి పార్టీ టికెట్ ఇస్తుందని నియోజకవర్గ ప్రజలందరికీ సేవ చేసుకునే భాగ్యం కల్పించాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి పాలేరు కు విడదీయలేని అనుబంధం ఉందని పాలేరు అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన అన్నారు.

# బీసీ బంధు చెక్కుల పంపిణీలో రసాభాస

- **బీఆర్ఎస్ విప్ వర్సెస్ కాంగ్రెస్ ఎమ్మెల్యే**
- **కాంతారావు మాట్లాడుతుండగా.. మైకు లాక్కున్న వీరయ్య**



**భద్రాచలం, విశాల భారతి :** భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో బీసీ చెక్కుల పంపిణీ కార్యక్రమం గురువారం రసాభాసగా మారింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే పోదెం వీరయ్య తో పాటు ప్రభుత్వ విప్ పినపాక ఎమ్మెల్యే పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రేగ కాంతారావు మాట్లాడుతుండగా స్థానిక ఎమ్మెల్యే అభ్యంతరం తెలిపారు. మైక్ లాక్కొని అడ్డుకున్నారు. సభలో ఒక్కసారిగా ఇరువర్గాలు ఒకరి పైన ఒకరు నిందారోపణ చేసుకుంటూ నినాదాలు ఇచ్చారు. చెక్కుల పంపిణీ కార్యక్రమ రసాభాసగా మారింది. అనంతరం స్థానిక ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భద్రాచలానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వని మీరు ఎందుకు మాట్లాడతారని మీ రాజకీయ ప్రయోజనాల కోసం భద్రాచలం ప్రాంతం చుట్టూ తిరుగుతున్నారని ఆయన అన్నారు. అంతేకాకుండా భద్రాచలం పై మొసలి కన్నీరు కారుస్తున్నారని ప్రజల దగ్గర నటిస్తున్నారని ఆయన తెలిపారు. తొమ్మిదేళ్లు భద్రాచలం అభివృద్ధికి నోచుకోకుండా చేసిన కేసీఆర్ ప్రభుత్వం భద్రాచలం ప్రాంతాన్ని సర్వనాశనం చేశారని అభివృద్ధి చేయకుండా కాలయాపన చేసుకుంటూ వచ్చారని ఎన్నికలు దగ్గర అవడంతో అబద్ధాలు చెప్పుకుంటూ ప్రజల దగ్గరికి వస్తున్నారని ప్రజలు నమ్మొద్దని ఆయన తెలిపారు విభజనలో భాగంగా భద్రాచలం పట్టణం వరకే మిగిలిందని మిగతా భూభాగమంతా ఆంధ్ర కి వెళ్లిపోయిందని దానివలన భద్రాచలానికి చెత్త పోసుకునేందుకు కూడా జాగలేక పోయిందని భద్రాచలం గురించి ఐదు పంచాయతీలు కలపాలని భద్రాచలాన్ని అభివృద్ధి చేయాలని ఎన్ని మార్లు మాట్లాడిన పట్టించుకోని పరిస్థితి ఉందని బిఆర్ఎస్ నాయకులకు దమ్ముంటే భద్రాచలానికి 1000 కోట్లు కేసీఆర్ ప్రకటించిన వాగ్దానాన్ని నెరవేర్చి చూపించాలని ఆయన డిమాండ్ చేశారు విజ్ఞత లేని వ్యక్తి రేగ కాంతారావు అని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఓట్లతో గెలిచి వారి నమ్మకాన్ని వొమ్ము జేసి నా వ్యక్తి అని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎమ్మెల్యే పదవితో తెలంగాణ ప్రభుత్వంలో వీపుగా కొనసాగుతున్న మొనగాడు రేగకాంతరావుని ఎద్దేవా చేశారు. పినపాక ప్రజానీకాన్ని నమ్మించినట్టేట ముంచిన కాంతారావు భద్రాచలానికి వచ్చి ఏం వరగబెడతారని ఆయన ప్రశ్నించాడు. ఈ కార్యక్రమంలో సరళ నరేష్ బుడగం శ్రీనివాస్ బోగాల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణ లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు



- **యస్.పి అపూర్వ రావు**
- **మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు తప్పదు**

**నల్లగొండ,విశాలభారతి:** మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పదని జిల్లా యస్.పి అపూర్వరావు ఐపీఎస్ హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 10 మందిని కోర్టులో హాజరు పరచగా 2వ క్లాస్ మెజిస్ట్రేట్ కె.శిరీష నల్లగొండ పట్టణానికి చెందిన ఒక్కరికి 5 రోజులు జరిమానా, ఒక్కరికి రెండు రోజులు ఒక్కరికి ఒకరోజు విధించడం జరిగిందని తెలిపారు.మిగిలిన వ్యక్తులకు మొత్తం 13వేల 500 రూపాయల జరిమాన విధించారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని తెలిపారు. వాహన దారులు తమ వెంట వాహనానికి సంబందించిన సరియైన పత్రాలను తమ వెంట ఉంచుకోవాలి అని పేర్కొన్నారు.నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడపరాదని, ట్రిపుల్ డ్రైవింగ్, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని తెలిపారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

# బెల్లంపల్లి లో దుర్గం చిన్నయ్య హ్యాట్రిక్ విజయం ఖాయం



**బెల్లంపల్లి,విశాలభారతి:** బెల్లంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడవసారి దుర్గం చిన్నయ్యను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన నేపథ్యంలో ఎమ్మెల్యేకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. బెల్లంపల్లి కి వచ్చిన ఆయనను బెల్లంపల్లి మైనార్టీ వైస్ ప్రెసిడెంట్, సోషల్ మీడియా ఇంచార్జి అలిబాయ్, బారసా పట్టణ నాయకులు బోనగిరి.శ్రవణ్ వివిధ సంఘాల నాయకులు మండలాల నాయకులు శాలువా కప్పి పూల గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలాల నాయకులు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అత్యధిక భారీ మెజారిటీతో హ్యాట్రిక్ సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.



# కాంగ్రెస్ టికెట్ కు దరఖాస్తు చేసిన బెల్లంపల్లి చిలుముల శంకర్

**బెల్లంపల్లి,విశాలభారతి:** సమాజ శ్రేయస్సే ధ్యేయంగా ప్రజల హితమే తన అభిమతంగా ప్రజా సేవయే తన జీవితంగా ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉంటూ బెల్లంపల్లి ప్రజల కోసం కుల మత వర్ణ వర్గ లింగ వివక్షతలు లేకుండా బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజల భవిష్యత్ కోసం యువత కోసం బెల్లంపల్లి నియోజకవర్గ గత పాలకుల వైఫల్యాలను స్వార్థ ప్రయోజనాలకు స్వస్తి పలికి ప్రజల హితం కోసం చట్ట సభల్లో ప్రజా గొంతుకై వినిపించడానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ బెల్లంపల్లి నియోజకవర్గం టికెట్ కోసం దరఖాస్తు చేసిన టిపిసిసి సభ్యులు బెల్లంపల్లి నియోజకవర్గ ఇంచ్చార్జ్ చిలుముల శంకర్,ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ మల్లారపు చిన్నరాజం, డిసిసి సభ్యులు మాదారం ఎంపిటిసి సూరం రవిందర్ రెడ్డి, తాండూరు మండల మాజీ జడ్పీటిసి బండి పోషం, సీనియర్ నాయకుడు దుబాసి వెంకటస్వామి,ఎస్సీ సెల్ నియోజకవర్గ చైర్మన్ రేగుంట రాజలింగు , యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మొమిన్ ఆలీ, టిపిసిసి సోషల్ మీడియా బెల్లంపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ ఏల్పుల రోహిత్,నాయకులు రమేష్, బీరయ్య,షేక్ హైమత్,దాసారపు రమేష్, శివ శంకర్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ మంత్రికి స్వాగతం

**పలికిన మద్దెల శ్రీనివాస్**



**బెల్లంపల్లి,విశాలభారతి:** బెల్లంపల్లిలో అహేరి ఆళ్లపల్లి ఎన్సిపి నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ మంత్రి ధర్మారావు బాబా బెల్లంపల్లి మీదుగా వెళ్తున్న నేపథ్యంలో బెల్లంపల్లి ఎన్సిపి నేషనల్ లిస్టు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మద్దెల శ్రీనివాస్ మంత్రి ధర్మారావు బాబాని మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో యూత్ ప్రెసిడెంట్ , కొప్పుల పవన్ కుమార్, జనరల్ సెక్రెటరీ ప్రదీప్, యూత్ కార్యదర్శి వెంగళ శ్రీనివాస్, కార్యదర్శి రాజు ,యాసీన్, రఘు ఎన్సీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం

**భద్రాచలం, విశాల భారతి :** ఆటో, బైక్ ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో గురువారం ఓ మహిళ చనిపోయింది. పోలీసుల వివరాల ప్రకారం.. దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం గ్రామం నుంచి ఝాన్సీ అనే మహిళ భద్రాచలం వెళ్లేందుకు ఆటో ఎక్కింది. గ్రామ శివారులోకి వెళ్లగానే ఎదురుగా వస్తున్న బైక్ రాంగ్ రూట్ లో వచ్చి ఆటోనూ ఢీకొట్టింది. ఆటో ప్రక్కన ఉన్న పొలాల్లోకి పల్టి కొట్టింది. మహిళ ఆటోలోంచి కింద పడడంతో స్పాట్‌లోనే చనిపోయింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# చంద్రయాన్–3 సక్సెస్‌లో భాగమైన జిల్లా వాసి



- **ప్రయోగంలో సేవలందించిన 'పిల్లలమర్రి' వెంకటరమణ**

**సూర్యాపేట, విశాల భారతి :** చంద్రయాన్3 దక్షిణ ధృవం మీద విజయ వంతంగా దిగిన చారిత్రాత్మక అంతరిక్షఘట్టంలో మన సూర్యాపేట జిల్లా పిల్లలమర్రి వాస్తవ్యులు ఇస్రో శాస్త్రవేత్త చెరుకుపల్లి వెంకటరమణ భాగస్వామ్యం, కృషి మన సూర్యాపేట జిల్లాకే కాకుండా తెలంగాణా రాష్ట్రానికే గర్వ కారణమని కుటుంబ సభ్యులు తెలిపారు. వెంకటరమణ శ్రీహరికోట నుంచి ప్రయోగం రోజు ఎల్ వీ ఎం3ఎం 4 రాకెట్ ని, ఇండోనేషియా దేశంలోని బియాక్ ద్వీపం నుండి భూట్రాకింగ్ వ్యవస్థల ద్వారా రాకెట్ గమన కీలక సమాచారాన్ని ఎప్పటికప్పుడు శ్రీహరికోటలోని కంట్రోల్ సెంటర్ కు చేరవేశారు. అలాగే రాకెట్ నుండి అంతరిక్షంలో విడిపోయిన చంద్రయాన్3 ప్రారంభ పనితీరుకు సంబంధించిన కీలక సమాచారాన్ని బెంగళూరులోని సాటిలైట్ సెంటర్ కు అందించడంతో పాటు, చంద్రయాన్3 ఉపగ్రహానికి మొట్ట మొదటి భూఆదేశాలను విజయవంతంగా చేరవేశారు. ఆ తర్వాత వరుసగా జరిపిన కీలక విన్యాసాల్లో కూడా బియాక్ భూ కేంద్రం నుండి రాత్రింబవళ్లు పర్యవేక్షించడంతో పాటు, చంద్రకక్ష్యలో ప్రవేశ పెట్టె సమయంలో కూడా ఉపగ్రహ పారామితులని బెంగళూరుకు చేరవేసి, నిర్ధారించడంలో కీలక పాత్ర పోషించి చిరస్మరణీయ విజయంలో భాగస్వామ్యమయ్యారు. రాకెట్ ప్రయోగానికి ముందు చెరుకుపల్లి వెంకటరమణ భూట్రాకింగ్ వ్యవస్థల సంసిద్ధత సమీక్షలు నిర్వహించారు. దివంగత ఆర్టీసీ డ్రైవర్ చెరుకుపల్లి లింగయ్య, సరోజన గార్ల పెద్ద కుమారుడు వెంకటరమణ. సూర్యాపేటలోని ప్రభుత్వ పాఠశాల నెం 2 లో పదవ తరగతి వరకు చదువుకుని, ఆ తర్వాత సికింద్రాబాద్ లోని ఈస్ట్ మారెడ్ పల్లి లో ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ లో స్పెషల్ డిప్లొమా పూర్తి చేసి ఇస్రో లో చేరారు. అంతర్జాతీయ అంతరిక్ష విశ్వవిద్యాలయం, ఆస్ట్రేలియాలో ఇస్రో తరపున 2018లో అంతరిక్ష అధ్యయనం కూడా పూర్తి చేసి అంతరిక్ష వ్యోమగాముల్ని కూడా కలిశారు. ఇప్పటి వరకు 55 కి పైగా వివిధ రకాల ఇస్రో రాకెట్ ప్రయోగాల్లో బ్రెజిల్, మారిషస్, బ్రూనై, ఆస్ట్రేలియా ఇండోనేషియా దేశాల నుండి పాల్గొన్నారు. ఇలా ఎన్నో ఇస్రో విజయాల్లో పాలుపంచుకున్న వెంకటరమణ పుట్టిన ఊరూ మరియు రాష్ట్రానికే పేరు ప్రతిష్టలు తేవడం తమకెంతో గర్వ కారణంగా వున్నదని, తాను యువతకు ఆదర్శప్రాయుడయ్యాడని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.



బెల్లంపల్లి నియోజకవర్గ అభ్యర్థిగా మూడవసారి కేసీఆర్ గారి దీవెనలతో టిక్కెట్ వచ్చిన సందర్భంగా వారికి సింగరేణి ఆపరేటర్స్ అండ్ కార్మిక సంఘం నుండి రాష్ట్ర అధ్యక్షులు బెడ్డల విజయ్ కుమార్ మరియు మిత్రబృందంతో కలిసి బెల్లంపల్లి నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో గెలవాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపి పూల బొకే శాలువాతో ఘనంగా సన్మానించారు

# సమయపాలన పాటించని డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

**జిల్లా కార్యదర్శి పసులేటి వెంకటేష్**



బెల్లంపల్లి,విశాలభారతి: బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డి.సి.హెచ్.ఎస్ తెలంగాణ వైద్య విధాన పరిషత్ మంచిర్యాల వారికి అఖిల భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (ఏఐఎఫ్డివై) జిల్లా కార్యదర్శి పసులేటి వెంకటేష్ వినతి పత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులకు రూములు కేటాయించకపోవడంతో ఒకేచోట వైద్యం అందిస్తూ సమయాన్ని వృధా చేస్తున్నారని,పిల్లల డాక్టర్ కు ఒక గదిని,జనరల్ సర్జన్ కు మరొక గదిని కేటాయించాలని, డెంటల్ కు సంబంధించి ఎటువంటి సరైన వైద్య పరికరాలు లేవని,డాక్టర్లు సమయపాలన పాటించకపోవడం వలన వైద్యం కోసం వచ్చిన రోగులు వెనుదిరిగి పోతున్నారని, ఇబ్బందులు పడుతున్నారని, ప్రైవేట్ అంబులెన్స్ ఆసుపత్రి సిబ్బందితో కుమ్మక్కై ఆసుపత్రి లోపలే ఉంచుతున్నారని,మత్తు డాక్టర్ లేకపోవడం,సిబ్బంది కొరత పేషెంట్లు కూర్చోవడానికి బెంచీలు కూడా లేని పరిస్థితి, ట్రైని విద్యార్థులతో మెడిసిన్ ఇప్పించడంతో వారు పిల్లలకు, పెద్దలకు తేడా లేకుండా ఒకే రకమైన మెడిసిన్ ఇస్తున్నారని, అడ్మిట్ అయినా మగ,ఆడ రోగులను ఒకే వార్డులో ఉంచి వైద్యం అందించడం వలన మహిళ పేషెంట్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,వెంటనే సమస్యలు పరిష్కరించాలని లేనియెడల ఎఐఎఫ్డివై, ఎంసిపిఐ(యు)పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు





# జననేత 'నీలం'..నీవెంటే మా పయనం..

- పోటీ చేద్దాం..కష్టపడి గెలిపించుకుంటాం
- నీలం మధుకు ఆత్మీయులు, అభిమానుల భరోసా
- అభిమాన నేత నీలం మధుకు మద్దతుగా సమావేశం
- వేలాదిగా తరలివచ్చిన అభిమానులు, శ్రేయోభిలాషులు
- సమావేశంలో మార్మోగిన 'జై ఎన్ఎంఆర్' నినాదాలు

**పటాన్ చెరువిశాలభారతి :** బీఆర్ఎస్ నేత, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ కు అభిమానులు కార్యకర్తలు జై కొట్టారు.. జననేత..నీలం..నీవెంటే మా పయనం, మేం మీతో ఉన్నాం..సాగిపో ముందుకు అంటూ భరోసా ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో పోటీ చేయాలని, తామంతా కష్టపడి గెలిపించుకుంటామని ధైర్యం ఇచ్చారు.
పటాన్ చెరు మండలం చిట్కుల్ గ్రామంలోని ఎన్ఎంఆర్ యువసేన కార్యాలయ ప్రాంగణంలో గురువారం నిర్వహించిన కార్యకర్తల అభిప్రాయ సేకరణ కోసం సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి అభిమానులు, సబ్బండ వర్గాల మద్దతుదారులు వేల సంఖ్యలో హాజరయ్యారు.
సభా ప్రాంగణంలో మొదట చంద్రయాన్ 3 విజయం సాధించిన సందర్భంగా శాస్త్రవేత్తలకు అభినందనలు తెలుపుతూ జాతీయ గీతం ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పటాన్ చెరు బీఆర్ఎస్ టికెట్ నీలం మదుకు కేటాయించకపోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ గొంతెత్తారు. నిరంతరం ప్రజలలో ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అభిమాన నాయకుడు నీలం మధు స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్యేకు పోటీ చేయాలని మూకుమ్మడిగా డిమాండ్ చేశారు. తామంతా స్వచ్ఛందంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటామని ఇంటింటికి తిరిగి గెలిపించుకుంటామని తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో నీలం మధు ముదిరాజ్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉండాల్సిందే అభిప్రాయపడ్డారు. నీలం మధు ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడితే తన వంతుగా కోటి రూపాయలు సాయం అందిస్తానని మాజీ పిఎసిఎస్ చైర్మన్ నారాయణరెడ్డి ప్రకటించారు.

**కార్యకర్తల నిర్ణయానికి అనుగుణంగా ముందుకెళ్తా..**
**- నీలం మధు ముదిరాజ్**

కార్యకర్తల నిర్ణయానికి అనుగుణంగా ముందుకు వెళ్తానని నీలం మధు ముదిరాజ్ స్పష్టం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగానే కాకుండా జిల్లావ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు తలపెట్టామని, అది ప్రజల గుండెల్లో నిలిచిపోయాయని అన్నారు.
త్వరలోనే ఒక మంచి నిర్ణయం తీసుకుని అందరి సహకారంతో ముందుకు సాగుతామన్నారు. ప్రజల మనిషిగా ప్రజల భాగస్వామ్యంతో ఈ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. బీసీలకు జరిగిన అన్యాయాన్ని రాష్ట్రవ్యాప్తంగా బీసీలందరూ గుర్తించారని, రాష్ట్రంలో 60 లక్షల జనాభా ఉన్న ముదిరాజ్ సామాజిక వర్గంలో ఒక్కరికి ఎమ్మెల్యే సీటు కేటాయించకపోవడం దారుణమన్నారు.
గత నాలుగేళ్లుగా పార్టీ కోసం నిరంతరం కష్టపడుతూ, ప్రజలకు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ పటాన్ చెరు టికెట్ విషయంలో పునరాలోచించాలని కోరారు. తనకు రాష్ట్రవ్యాప్తంగా బీసీ వర్గాల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందని చెప్పారు. తెలిపారన్నారు. ఇంతటి అభిమానం చూపిస్తున్న అభిమానం వెలకట్టలేనిదన్నారు. బీసీ బిడ్డగా ఎప్పుడు అందుబాటులో ఉండి కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటానని నీలం మధు తెలిపారు. సబ్బండవర్గాలైన ముదిరాజ్ సంఘం, రజక సంఘం, పద్మశాలి సంఘం, యాదవ సంఘం, గౌడ సంఘం, లింగాయత్ సంఘం, వడ్డెర సంఘం, ముస్లిం మైనార్టీ సోదరులు, రెడ్డి సంఘం, మహిళలు, ఇతర కుల సంఘాల ప్రతినిధులు, ఎన్ఎంఆర్ యువసేన నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







## అమీన్ పూర్ లో నూతన వృద్ధాశ్రమం భవనం ప్రారంభం

- పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, సుమ కనకాల
- వృద్ధాశ్రమానికి ఎమ్మెల్యే ఐదు లక్షల రూపాయల విరాళం

**పటాన్ చెరువిశాలభారతి :** వయోవృద్ధుల సంక్షేమం కోసం వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని వాణి నగర్ లో నూతనంగా నిర్మించిన ది నెస్ట్ హోం ఫర్ ది ఏజ్ వృద్ధాశ్రమం భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జీవితంలోని చివరి అంకంలో కుటుంబ సభ్యుల నిరాదరణకు గురై వృద్ధాశ్రమంలో చేరే వృద్ధుల ఆలనా పాలనా చూసేందుకు ఆశ్రమాలు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోను సొంత నిధులతో వృద్ధాశ్రమం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆశ్రమం నిర్వాహనకు ఐదు లక్షల రూపాయల విరాళాన్ని అందించారు. భవిష్యత్తులోనూ సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి, ప్రముఖ సినీ వ్యాఖ్యాత సుమ కనకాల, నిర్వాహకులు పాల్గొన్నారు.






## 12వ వార్డులో మొక్కలు పంపిణీ చేసిన కౌన్సిలర్ బాలమణి

**బొల్లారం మున్సిపాలిటీ, విశాల భారతి:** బొల్లారం మున్సిపల్ పరిధిలోని 12 వ వార్డులో కౌన్సిలర్ ఆరూరి బాలమణి రత్నం ఇంటింటికి తిరిగి మొక్కల పంపిణీ చేశారు. ప్రతి ఇంటి వద్ద మొక్కలను పెంచి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## విలువలతో కూడిన సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలి

**భద్రాద్రి కొత్తగూడెం, విశాల భారతి :** పాత్రికేయులందరూ విలువలు విషయపరిజ్ఞానంతో కూడిన ప్రజోఉపయోగకరమైన జర్నలిజం సాగించాలని పలువురు ప్రముఖ అధికారులు వివిధ రంగాల నిపుణులు సూచించారు. భద్రాద్రి కొత్తగూడెంలో గురువారం కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ తరపున ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన వార్త లాప్ వర్క్ షాప్ లో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. స్థానిక ఇల్లందు గెస్ట్ హౌస్ లో జరిగిన వర్క్ షాప్ ను సింగరేణి కాలరీస్ డైరెక్టర్ ఎన్ బలరాం ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆధ్వర్యంలో సింగరేణి ప్రాంత విలేకరుల కోసం ప్రత్యేక ఆసక్తితో ఈ కార్యక్రమంలో నిర్వహిస్తామని కోరిన వెంటనే తమ వంతుగా సహకారాన్ని అందించడం ఆనందంగా ఉందన్నారు. పని ఒత్తిడి వల్ల బిజీగా ఉన్నప్పటికీ ఇలాంటి సమావేశాల్లో పాల్గొన్నందుకు పాత్రికేయ సోదరులకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వి రవీంద్రనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వాలకు అధికారులకు ప్రజలకు మధ్య వారధిలో పనిచేస్తున్న మీడియా పాత్ర గురించి ఎంత చెప్పినా తక్కువేనన్నారు. సంక్షేమ పథకాల తీరులో లోటుపాటలు సరిదిద్దుకునే విధంగా ప్రభుత్వాలకు తెలియజేసేది మీడియా అని పేర్కొన్నారు క్షేత్రస్థాయిలో పరిస్థితులను అధికార యంత్రాంగానికి తెలియజేస్తూ ఆ పథకాల అమలు తీరు కచ్చితంగా ఉండేలా మీడియా చేస్తుందన్నారు. దశాబ్దం క్రితం ప్రింట్ మీడియాలో వచ్చే వార్తల పట్ల చాలా ప్రాముఖ్యం ఉండేదని ఇప్పుడు పరిస్థితి మొత్తం మారిపోయింది అన్నారు. అరచేతిలో ప్రపంచాన్ని ఆవిష్కరించే సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ వ్యాప్తిని అరికట్టాలన్నారు ఆ వార్త నిజమో కాదో నిర్ధారణ అయ్యేవరకు ఫేక్ న్యూస్ కూడా వాస్తవం లాగానే ఉంటుందని ఫేక్ న్యూస్ ల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధీనంలోని పత్రిక సమాచార కార్యాలయం ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదుల పని చేస్తుందని కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి ఖచ్చితమైన సమాచారాన్ని ప్రజలకు మీడియాకు చేరవేయడంలో తమ పిఐబి ముఖ్యపాత్ర వహిస్తుందని జాయింట్ డైరెక్టర్ బాలకృష్ణ తెలిపారు. ఈ డిజిటల్ యుగంలో కేవలం వార్తలే కాకుండా సమాచార సేకరణ కోసం వినియోగించే మొబైల్ ఫోన్లు ఇతర పరికరాల భద్రత చూసుకోవాలన్నారు ఆ పరికరాల సాఫ్ట్వేర్ తరచూ అప్డేట్ చేస్తూ ఉండాలని ఈ సైబర్ యుగంలో డేటాను సురక్షితంగా ఉంచుకోవాల్సిన అవసరాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖకు చెందిన సి బి సి అధికారి కోటేశ్వరరావు పి.ఐ.బి అధికారి శివచరణ్ రెడ్డి తో పాటు పి ఐ బి అధికారులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- బల్దియాలో శరవేగంగా అభివృద్ధి పనులు..
- జిహెచ్ఎంసి కార్పొరేటర్లు, అధికారులతో సమీక్ష సమావేశం

**పటాన్ చెరువిశాలభారతి :** జిహెచ్ఎంసి పరిధిలోని వార్డులలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.
గురువారం పటాన్ చెరు పట్టణంలోని ఎంపీపీ సమావేశ మందిరంలో జిహెచ్ఎంసి కార్పొరేటర్లు, బల్దియ అధికారులతో కలిసి అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..జిహెచ్ఎంసి పరిధిలోని భారతి నగర్, పటాన్ చెరు, రామచంద్రాపురం డివిజన్ల పరిధిలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఇటీవల 3 డివిజన్లో పరిధిలో సిసి రోడ్ల నిర్మాణానికి 22 కోట్ల రూపాయలు నిధులు కేటాయించామన్నారు. అభివృద్ధి పనుల అమల్లో కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని ఆదేశించారు. అదేవిధంగా పెండింగ్ నిధుల మంజూరు, నూతన అభివృద్ధి పనుల నిధుల కోసం త్వరలోనే మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ తో సమావేశం కానున్నట్లు తెలిపారు. జాతీయ రహదారిపై విద్యుత్ దీపాల నిర్వహణ సంతృప్తికరంగా లేదంటూ సంభందిత శాఖ అధికారులపై ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, సింధు ఆదర్శ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఇంజనీరింగ్ శాఖ ఈఈ శంకర్ నాయక్, డిప్యూటీ కమిషనర్ సురేష్, అధికారులు పాల్గొన్నారు.

**ప్రణాళిక బద్ధంగా డివిజన్ల అభివృద్ధి..**

బల్దియా పరిధిలోని డివిజన్ల అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మాణిక్య ప్రభు మందిరం సమీపంలో 26 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## చంద్రయాన్ 3 విజయంపై ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు

**బొల్లారం మున్సిపాలిటీ, విశాల భారతి:** చంద్రయాన్ 3 విజయంపై ఇస్రో శాస్త్రవేత్తలకు, సిబ్బందికి బొల్లారం బిజెపి అధ్యక్షుడు ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిలర్లు సాయి కిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్ ల తో కలసి భారీగా హనుమాన్ మందిర్ నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చందమామపై భారత దేశ మువ్వన్నెల జెండా ఎగురవేసి దేశ ఖ్యాతిని ప్రపంచానికి తెలియజేసినందుకు ఇస్రో శాస్త్రవేత్తలకు మరియు సిబ్బందికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శివ, విష్ణు చారి, అఖిల్ యోగి, మనోజ్, తనీష్ తదితరులు పాల్గొన్నారు.



## గొల్ల కురుమల ఆర్థిక స్వావలంబనకే గొర్రెల పంపిణీ

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పోచారం గ్రామంలో గొర్రెల పంపిణీ

**పటాన్ చెరువిశాలభారతి :** దేశంలోనే మొట్టమొదటిసారిగా గొల్ల కురుమల ఆర్థిక స్వావలంభన కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టారని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. రెండవ విడత గొర్రెల పంపిణీలో భాగంగా గురువారం పటాన్ చెరు మండలం పోచారం గ్రామంలో 12 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా గొర్రెల యూనిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..20 మేకలు ఒక పోటేలుతో కూడిన యూనిట్ ధర ఒక లక్ష 75 వేల రూపాయలు కాగా సభ్యుడు 43,750 రూపాయలు చెల్లిస్తే, ప్రభుత్వం ఒక లక్ష 31 వేల 350 రూపాయలు సబ్సిడీ చెల్లిస్తోందని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జగన్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బిక్షపతి, రాజు, తదితరులు పాల్గొన్నారు.



## సంత్ సేవాలాల్ ఉత్సవాలకు రూ.50 వేలు విరాళం

**పటాన్ చెరు విశాలభారతి :** పటాన్ చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమెల తండాలో (15 వ వార్డ్ ) ఈ నెల 24,25,26 తేదీన జరగనున్న శ్రీ "సంత్ సేవాలాల్ మహారాజ్" ఉత్సవాలకు పటాన్ చెరు మాజీ జడ్పీటీసీ, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్ గౌడ్ 50,000/ రూపాయలను విరాళంగా అందించారు. బిజెపి నాయకులు విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాంబాబు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు నరేందర్ గౌడ్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు జోగు ధనరాజ్, మరియు ఎస్.ఆర్.కే యువసేన సభ్యులు షకీల్, దుర్గా సాయి, బన్నీ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# 'తుమ్మల' దారెటు?

- రోజూ అనుచరుల వరుస సమావేశాలు.. చర్చలు
- బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయాలంటూ తీర్మానాలు
- మరో పార్టీనా.. స్వతంత్రంగానా.. సతమతంలో నాగేశ్వరరావు



**పాలేరు, విశాల భారతి :** నిన్న మొన్నటి వరకు బీఆర్ఎస్ అధిష్టానం టికెటు నాకే ఇస్తుందన్న మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశలు అడియాసలయ్యాయి. దీనిపై తుమ్మల నోరు మెదపకపోయినా పాలేరు అనుచరులు సమావేశమై తుమ్మల దారెటు? అంటూ డిస్కషన్ మొదలుపెట్టారు. అతని చూపులు హస్తం పార్టీ పై ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. అయితే కాంగ్రెస్ పార్టీలో చేరితే పాలేరు లేదా ఖమ్మం నుంచి బరిలో దించుతామని కొందరు కాంగ్రెస్ నేతలు ఆఫర్ చేస్తుండగా అతను మాత్రం మౌనం వహిస్తున్నారు. సమావేశమైన అనుచరులు భవిష్యత్ కార్యాచరణ ఆలోసించి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయాలంటూ తీర్మానం చేశారు. ఏది ఏమైనా కెసిఆర్ ఇచ్చే భరోసాతో కట్టుబడి ఉంటారా.. హస్తం లేదా భాజపా గూటికి చేరుతారా.. స్వాతంత్ర అభ్యర్థిగా వచ్చి తన సత్తా పరీక్షించుకుంటారా.. అనే విషయాలు ఖమ్మం రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారాయి.



# డాక్టరేట్ సాధించిన ఎర్ర పహాడ్ గ్రామ నివాసి

**సూర్యాపేట విశాల భారతి :** రేణుక అశోక్ లింగాల చేస్తున్న సమాజ సేవలు, మానసిక సమస్యల పరిష్కారాల పైన ఆమె చేస్తున్న కార్యక్రమాలు ఎంతో ప్రశంసనీయం. కరోనా సమయంలో అందరు ఎదుర్కొంటున్న మానసిక సమస్యలకు ఉచిత కౌన్సిలింగ్ నిర్వహించి, గవర్నమెంట్ స్కూల్స్, కాలేజ్ మరియు సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజషన్స్ నందు తన భోదనతో విద్యార్థులకి, ఉపాధ్యాయలకి మరియు మేనేజమెంట్ వారికి మానసిక దైర్యం నింపి విద్యార్థుల జీవన విధానంలో మార్పులను తీసుకు రావడం లో మెలకువలను భోదించారు.హైదరాబాద్ లోని ఎల్ బి నగర్ నందు తన శాంత్వనా ఫౌండేషన్ ద్వారా ఇప్పటి వరకు 3000 మంది కి ఉచితంగా, ఫ్యామిలీ కౌన్సిలింగ్, టీనేజ్ కౌన్సిలింగ్, స్టూడెంట్ కౌన్సిలింగ్, కెరీర్ గైడెన్స్, నిర్వహించారు. సైకాలజిస్ట్ గా,గృహిణిగా, సమాజ సేవకురాలిగా మహిళ లందరికీ ఆదర్శంగ నిలిచిన శ్రీమతి రేణుక సేవా దృక్పథం తో మరింతగా ముందు కెళ్లాలి అని వారి సేవలు గుర్తించి శ్రీమతి రేణుక లింగాల కి గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ సంస్థ ద్వారా హ్యూమన్ సర్వీసెస్ కౌన్సిలింగ్ అండ్ సమజాసేవ అంశములపై డాక్టరేట్ డిగ్రీని రవీంద్రభారతి, హైదరాబాదు నందు ఆ సంస్థ అధ్యక్షులు అయినటువంటి డాక్టర్ హెచ్ ఆర్ రహమాన్ చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. హ్యూమన్ సర్వీసెస్ కౌన్సిలింగ్ మరియు సమాజా సేవ అంశములపై కృషి చేసినందుకుగాను రేణుక కు ఈ అవార్డును ప్రధానం చేశారు. డాక్టరేట్ పొందిన తర్వాత రేణుక మాట్లాడుతూ ఇన్ని సర్వీసెస్ చేయడానికి,ఇన్ని అవార్డ్స్ పొందడానికి తల్లిదండ్రులు, గురువులు మరియు భర్త,పిల్లలు కుటుంబ సభ్యుల సహకారం వల్లనే సాధించాను అని చెప్పారు.



# జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను కలిసిన వాసిరెడ్డి రామనాథం

**మణుగూరు, విశాల భారతి:** ఖమ్మం జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం బుధవారం హైదరాబాదులో ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ను కలిశారు. ఈ సందర్భంగా జిల్లా రాజకీయాలపై సుదీర్ఘంగా చర్చించారు. పార్టీ సంస్థాగత నిర్మాణంపై, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అవలంభించాల్సిన విధానాలపై చర్చించడం జరిగినది. అనంతరం ఇటీవల ప్రమాదంలో గాయపడి హైదరాబాదులోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వైరా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెరుకూరి చలపతిరావును పరామర్శించడం జరిగినది. వారి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మధిర మండల అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు బోనకల్ మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.




# కబ్జాదారుల నుండి ఉస్మానియా భూమిని పరిరక్షించుకుందాం

- యూనివర్సిటీ అధికారులు తక్షణమే స్పందించాలి
- కబ్జాదారుల పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి
- ఎస్.ఎఫ్. ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి

**ఓయూ,విశాలభారతి:** హబ్సిగూడ లోని కబ్జాకు గురైనఉస్మానియా యూనివర్సిటీ భూమిని ఎస్ఎఫ్ఐ ఉస్మానియా యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు,ఓయూ రీసెర్చ్ స్కాలర్ అర్ ఎల్ మూర్తి పాల్గొని మాట్లాడుతూ విజ్ఞానపు బండాగారం ఉస్మానియా యూనివర్సిటీ భూమి వరుసగా కబ్జాలకు గురవుతుందని అవేదన వ్యక్తం చేశారు. హబ్సిగూడ లోని భూమి యూనివర్సిటీకి చెందిందని రిజిస్ట్రార్ పేరుతో బోర్డు ఉంది.మొన్న కబ్జా చేసి బోర్డు తీసివేసినారు.అక్కడికి వెళ్లి గట్టిగా మాట్లాడగానే అక్కడ కబ్జా కి పాల్పడిన వారు పారిపోయారని తెలిపారు. సెక్యూరిటీతో తిరిగి బోర్డు పెట్టి నిన్న ఎవరు లేని రాత్రి సమయం చూసి కంటైనర్ ఏర్పాటు చేసినారు. ఇంత జరుగుతున్నా ప్రైవేటు వ్యక్తులు యూనివర్సిటీ భూములను కబ్జాలకు పాల్పడుతున్న యూనివర్సిటీ అధికారులు తక్షణం స్పందించకపోవడానికి కారణమేమిటి ప్రశ్నించారు.

ఈ భూమి కబ్జాకు పాల్పడిన దాని వెనుక పెద్దలు అధికార పార్టీ నేతల హస్తం ఆరోపించారు.

ఈ మధ్య కాలంలో మాణికేశ్వర్ నగర్ ప్రక్కన ఉన్న ఓయూ భూమిని హాస్పిటల్ పేరు మీద స్థానిక ఎమ్మెల్యే కబ్జా చేసే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. గతంలో కేసీఅర్ కూడా ఓయూ కి అంత భూమి అవసరమా మాట్లాడినట్లు గుర్తు చేశారు. విద్యార్థుల ఉద్యమం తో ఓయూ భూమి జోలికి రాలేదని పేర్కొన్నారు.కాబట్టి భూమిని కబ్జా చేసి కంటైనర్ ఏర్పాటు చేసిన యూనివర్సిటీ అధికారులు భూకబ్జాదారుడుపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ అధ్యక్షులు ఆంజనేయులు, కార్యదర్శి రవి నాయక్, సీఐటియు ఓయూ అధ్యక్షులు మహేందర్, ఎస్ ఎఫ్ ఐ ఉపాధ్యక్షులు శ్రీను,పవన్, సాయి కిరణ్, సహాయ కార్యదర్శి క్రిష్ణ, జంగిర్,రాజు, సందిప్ అజయ్ కళ్యాణ్ పాల్గొన్నారు.



# జనం మెచ్చిన మన్యం లీడర్ రేగా

- పినపాకను అభివృద్ధికి కేరాఫ్ గా మార్చిన ప్రజానాయకుడు
- రాజకీయ ఎత్తులు వేయడంలో తనకు తానే సాటి
- కాంతారావు స్ట్రాటజీస్ తో నియోజకవర్గంలో కాంగ్రెస్ ఉక్కిరిబిక్కిరి
- ప్రతిపక్షాలకు ముచ్చెమటలు పట్టిస్తున్న విజనరీ లీడర్
- ఈ సారి ఆయన గెలుపు నల్లేరు మీద నడకే అంటున్న జనం



**మణుగూరు, విశాల భారతి :** రేగా కాంతారావు ఈ పేరు వింటే నియోజకవర్గ ప్రజలకు ఎంతో భరోసా. పినపాకలో తనదైన శైలిలో ప్రజాసేవలో నిమగ్నమై ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారు కాంతారావు. ఆపదలో ఉండి రేగన్న అని పిలిస్తే నేనున్నా అంటూ భుజానికి భుజం కలిపి సాయమందించడంలో తనకు తానే సాటిగా నిలుస్తున్నారు. నియోజకవర్గంలో రేగా రాజకీయం షురూ అయిన తర్వాత ఆయన పొలిటికల్ పంచ్ లకు ప్రత్యర్థులలకు చుక్కలు కనిపిస్తున్నాయనే చెప్పాలి. మళ్లీ బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా రేగా పేరు కేసీఆర్ ప్రకటించడంతో కాంగ్రెస్ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తుతున్నాయి. ఈ సారి కూడా రేగా గెలుపు నల్లేరు మీద నడకేనని నియోజకవర్గ ప్రజలు చెప్తున్నారు. నియోజవర్గంలో గెలిచేది రాష్ట్రంలో వచ్చేది కార్ సర్కారే అని చర్చించుకుంటున్నారు. పినపాక గడ్డను అడ్డాగా చేసుకున్న మన్యం బిడ్డ రేగా తనదైన శైలిలో ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. పినపాక నియోజకవర్గం లో నేనున్నానంటూ చిరునవ్వుతో సమాధానం ఇస్తూ ప్రజలతో మమేకమవుతున్నారు. ఎలాంటి సమస్య అయినా పరిష్కరిస్తూ ప్రజల ఇబ్బందులను తీరుస్తున్నారు రేగా. మళ్లీ రేగ రావాలి అన్న నినాదం పినపాక నియోజకవర్గం లో మార్మోగుతుంది. రేగా కాంతారావు ఎవరికి అందని వ్యూహాత్మక ఎత్తుగడలతో నియోజకవర్గంలో దూసుకుపోతున్నారు.

**అంతా రేగన్నకే మద్దతు..**

నియోజకవర్గం లో ఏ క్షణంలో ఎన్నికలు వచ్చిన ముకుమ్మడిగా రేగ కాంతారావు కి మద్దతు పలికేందుకు అన్ని గ్రామాల ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆయన చేస్తున్న అభివృద్ధితో ఒక్కసారిగా పెద్ద ఎత్తున ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు. కరకగూడెం, పినపాక, మణుగూరు, అశ్వాపురం, బూర్గంపాడు, మండలాల అభివృద్ధిని తన భుజాలపై వేసుకొని ప్రగతి పథంలో నడుపుతున్న రేగా కాంతారావు వెంట రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున కలిసి నడవడం తథ్యమని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు. రైతుల కోసం ఎన్నో ప్రాజెక్టులు నిర్మాణం చేపట్టి పోడు భూములను సస్యశ్యామలం చేశారు. ఏజెన్సీ ప్రాంత ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆధునిక పరికరాలు ఏర్పాటు చేసి వైద్యులను నియమించి కిడ్నీ వ్యాధిగ్రస్తుల లను దృష్టిలో ఉంచుకొని డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించారు. రేగా కృషితో మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అధునాతన పరికరాలు సమకూర్చారు. దీంతో ఆసుపత్రిలో అరుదైన వైద్యం చేస్తున్న మణుగూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి జిల్లా స్థాయిలో ప్రత్యేక గుర్తింపును సాధిస్తుంది. మణుగూరు పట్టణంలో సెంట్రల్ లైటింగ్, అంబేద్కర్ కాంస్య విగ్రహం, ఫౌంటెన్ నిర్మాణం, రథం గుట్ట అర్బన్ పార్క్, వంటివి అభివృద్ధి చేసి మణుగూరు ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతున్నారు. ప్రత్యర్థులు మేమే అభివృద్ధి చేశామంటూ సంకలు గుద్దుకుంటూ హేళన చేసిన నేనే అభివృద్ధి చేశానని జీవో లతో సహా బయటపెట్టి ప్రత్యర్థులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు, ఏజెన్సీ ప్రాంత వాసుల చిరకాల కోరిక అయిన పోడు పట్టాల ఇస్తానన్న హామీ మేరకు నెరవేర్చి పోడు సాగుదారుల గుండెల్లో దేవుడిగా నిలిచారు. రేగా కాంతారావు అన్ని తానే పగలు రాత్రి అనే తేడా లేకుండా నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు.

**అభివృద్ధిలో రోల్‌మోడల్..**

**పినపాక ఏజెన్సీ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ తనదైన శైలిలో రేగా చెరగని ముద్ర వేసుకున్నారు. ఏ ప్రాంతంలో చూసినా బీటీ రోడ్లు, సిసి రోడ్లు, పాఠశాలల అభివృద్ధి, వంతెనలు, అలుగులు, చెరువులను ఎంతగానో అభివృద్ధి చేసి అతి కొద్ది సమయంలోనే ప్రజలకు చేరువయ్యారు. నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలు నిధులతో అభివృద్ధి చెంది అభివృద్ధిలో ఉరకులు వేస్తోంది. పినపాక ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులతో పాటు గిరిజనేతరులకు సమ ప్రాధాన్యత కల్పిస్తూ అభివృద్ధికి భాటలు వేశారు సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ సహకారాలతో కోట్ల నిధులు తెచ్చి అభివృద్ధి చేయడంతో తనకు తానే సాటిగా నిలిచారు. సంక్షేమానికి సంక్షేమం అభివృద్ధికి అభివృద్ధి పార్టీలోని కిందిస్థాయి నాయకుడితో పాటు అగ్ర నేతలతో సంబంధాలు మెరుగగా ఉండటంతో ఆయనను వ్యతిరేకించే వారే నియోజకవర్గంలోనైనా జిల్లాలోనైనా ఎవరూ లేకపోవడంతో ఆయన జడ్ స్పీడులో దూసుకుపోతున్నారు.**

# వచ్చేది బహుజనుల రాజ్యమే

- వచ్చే ఎన్నికలలో బీఎస్పీ గెలుపు ఖాయం
- బీఎస్పీ పినపాక నియోజకవర్గ కన్వీనర్ అలెం కోటి



**మణుగూరు, విశాల భారతి :** త్యాగాలు బహుజనులవి, భోగాలు కెసిఆర్ కుటుంబం వారి అనుచర వర్గానికేనా అని పినపాక నియోజకవర్గం అలెం కోటి అన్నారు. బహుజన సమాజ్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం గురువారం మణుగూరు లోని హనుమాన్ ఫంక్షన్ హాల్ లో మండల అధ్యక్షులు పీక మల్లేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి అలెం కోటి మాట్లాడుతూ ఎన్నికలు సమిపిస్తున్న తరుణంలో నియోజకవర్గం లోని అన్నీ మండలాల కమిటీ నాయకులు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి అన్నారు. ప్రతి గడపకు ఏనుగు గుర్తును పరిచయం చేస్తూ బియస్పి పథకాలను, ఆర్ యస్ ప్రవీణ్ కుమార్ త్యాగాన్ని, ఆశయాలు ,ప్రజా సమస్యల పై పోరాటాలని తెలియజేయాలి అన్నారు. తెలంగాణలో నీళ్లు, నిధులు, నియామకాలు కొందరికే కాదు అందరి సొంతం కావాలని తెలిపారు. త్యాగాలు బహుజనులవి,భోగాలు కెసిఆర్ కుటుంబం వారి అనుచర వర్గానికేనా అని ప్రశ్నించారు. ప్రతి సామాజిక వర్గాన్ని, వన్ పర్సెంట్ ఉన్న కేసీర్ దోసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్నాళ్లు బహుజనులను సామాజికంగా, ఆర్థికంగా ఎదగకుండా చేస్తూ పరిపాలించిన పార్టీల కుట్రలను ప్రజలకు తెలపాలి అన్నారు. ప్రతి నాయకుడు తన కర్తవ్యాన్ని ప్రతిరోజూ నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలపై పోరాడాలి. అన్నారు. జిల్లా, నియోజకవర్గం కమిటీలలో కొన్ని మార్పు,చేర్పులు చేస్తూ జిల్లా కమిటీ కోశాధికారి గా భాగవతుల సతీష్‌కుమార్ యాదవ్, కార్యదర్శి, ఇసి మెంబెర్స్ గా పూనెం నరేష్,పాక వెంకటేశ్వర్లు ను, పినపాక నియోజకవర్గం అధ్యక్షులు గా బూర్గుల కరుణాకర్, మహిళా కన్వీనర్ గా టి.సుధారాణి, కోకన్వీనర్ గా స్వరూప లను నియమించారు. అదేవిదంగా బియస్పి నాయకులు అందరూ కలసి ప్రవీణ్ కుమార్ ఎందుకు సిఎం కావాలి అనే కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా, నియోజకవర్గం, అన్నీ మండలాల నాయకులు జిల్లా వైస్ ప్రెసిడెంట్ కె. వి.రమణ, కార్యదర్శి కేసుపాక కృష్ణ, బమ్మెర రాంబాబు, యనగంటి సంపత్, రాజేష్,శేఖర్,జబ్బ కృష్ణ, ఇసంపల్లి శివ, లాయర్ సాంబ, కుమార్, నాగేశ్వరావు, గార రవి పాల్గొన్నారు.



# మంత్రి మహేందర్ రెడ్డిని కలిసిన దయాకర్ రెడ్డి

**నకిరేకల్, విశాల భారతి :** రాజభవన్ లో గురువారం ఈటల రాజేందర్ బర్తరపు తో ఖాళీ అయిన స్థానంలో పట్నం మహేందర్ రెడ్డి కి చోటు కల్పించడంతో గవర్నర్ తమిళ్ చేతుల మీదుగా క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి చిన్ననాటి మిత్రుడు ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ తెలంగాణ పీఏసీఎస్ చైర్మన్ ల ఫోరం అధ్యక్షులు ఏసి రెడ్డి దయాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చదువుకున్న రోజులని గుర్తుకు చేసుకున్నారు.

# ఆర్మూర్ లో నేడు ప్రజా ఆశీర్వాద ర్యాలీ

- మూడోసారి టికెట్ పొందిన జీవన్ రెడ్డికి స్వాగత ఏర్పాట్లు
- పెర్కిట్ హై వే బ్రిడ్జి నుంచి అంకాపూర్ వరకు ర్యాలీ
- పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు
- ర్యాలీకి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కవిత
- తండోపతండాలుగా తరలి రండి
- ప్రజా ఆశీర్వాద ర్యాలీని విజయవంతం చేయండి
- గులాబీమయమైన ఆర్మూర్ పట్టణం




**ఆర్మూర్, విశాలభారతి:** ఆర్మూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మూడవసారి టికెట్ పొందిన తరువాత అర్మూర్ వస్తున్న పీయూసీ చైర్మన్ , ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికేందుకు ఆర్మూర్ పట్టణంలో శుక్రవారం ప్రజా ఆశీర్వాద ర్యాలీ జరగనుంది. ఈ ర్యాలీని పెద్ద ఎత్తున నిర్వహించేందుకు నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఏర్పాట్లు చేశారు. ముచ్చటగా మూడోసారి పార్టీ టికెట్ తో ఈ నెల 25వ తేదీ ఉదయం 9 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి ఆర్మూర్ పట్టణంలో అడుగు పెట్టనున్న జీవన్ రెడ్డికి రెండు వేల కార్లతో, వెయ్యి బైక్ లతో అఖండ స్వాగతం పలకనున్నారు.

పెర్కిట్ హై వే బ్రిడ్జి నుంచి అంకాపూర్ లోని ఎమ్మెల్యే జీవన్ రెడ్డి నివాసం వరకు బీఆర్ఎస్ శ్రేణుల ర్యాలీ జరగనుంది. ఈ ర్యాలీలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా మరియు రాజ్య సభ సభ్యులు కే ఆర్ సురేష్ రెడ్డి,జడ్పీ చైర్మన్ దదన్న గారి విట్టల్ రావు,చైర్మన్ లు ఆకుల లలిత ,మధు షేకర్, మర గంగారెడ్డి, సీనియర్ నాయకులు రాజారామ్ యాదవ్, కోటపాటి నరసింహ నాయుడు పాల్గొననున్నారు. కాగా ప్రజా ఆశీర్వాద ర్యాలీలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా బీఆర్ఎస్ శ్రేణులు వినూత్న కార్యక్రమాలు నిర్వహించారు.



"మన తెలంగాణ ఇంటి పార్టీ బీఆర్ఎస్ తలపడుతున్న ఎన్నికల పోరులో "కారు" ను గెలిపించుకుందాం. అభివృద్ధి, సంక్షేమం లో ఆర్మూర్ నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలిపిన మన జీవనన్నను గెలిపించుకొని ఆయనకు హ్యాట్రిక్ విజయం అందించడం చారిత్రిక అవసరం.మీరు తండోపతండాలుగా తరలి వచ్చి జీవనన్నను మనసారా ఆశ్వీర్ధించండి. ఆర్మూర్ గడ్డ కేసీఆర్ అడ్డా అని చాటాలి" అని బీఆర్ఎస్ శ్రేణులు గడపగడప కెళ్ళి ఆహ్వానించారు. అలాగే ప్రజా ఆశీర్వాద ర్యాలీని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తూ పార్టీ నేతలు, కార్యకర్తలకు, ప్రజాసంఘాలకు గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయి నాయకులతో పాటు గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఆర్మూర్ మునిసిపాలిటీ చైర్మన్ ఆధ్వర్యంలో మొత్తం పార్టీ వార్డు సభ్యులకు బీఆర్ఎస్ పార్టీ లేఖలు రాసింది.

**గులాబీమయమైన ఆర్మూర్ పట్టణం**

ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి ఘన స్వాగతం పలకడం కోసం ప్రజా ఆశీర్వాద నిర్వహిస్తున్న సందర్భంగా ఆర్మూర్ పట్టణం గులాబీమయమైంది. అన్ని రోడ్లలో ఏర్పాటు చేసిన ప్లెక్సీలు, జెండాలు, బ్యానర్లు, కటౌట్లతో అర్మూర్ పట్టణమంతా గులాబీ వర్ణ శోభితమైంది. జీవన్ రెడ్డి ఎమ్మెల్యే అయిన తరువాత నియోజకవర్గ అభివృద్ధికి చేపట్టిన పలు పథకాలను వివరించే బోర్డులను కూడా ఏర్పాటు చేశారు.

# బంగారు గొలుసు చోరీ

**గరిడేపల్లి, విశాల భారతి :** ఇంట్లో దొంగలు పడి బంగారు గొలుసు చోరీ చేసిన సంఘటన గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పరిధిలోని కీతవారి గూడెం గ్రామంలో జరిగింది. స్థానిక ఎస్సై పి.వెంకట్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.కీతవారి గూడెం గ్రామానికి చెందిన కీత మట్టయ్య,కనకమ్మ దంపతులు ఇద్దరూ తమ ఇంటిలో రాత్రి నిద్రకు ఉపక్రమించగా తెల్లవారు జామున 2.00 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తి ఇంటిలోకి ప్రవేశించి కనకమ్మ మెడలో ఉన్న నాలుగున్నర తులాల బంగారు గొలుసును గుంజుకొని పారిపోయాడు . కనకమ్మ భర్త కీత మట్టయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేయడం జరుగుతుందని యస్ ఐ తెలిపారు.



# భగవంత్ కేసరి మ్యూజికల్ ప్రమోషన్స్

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి, ప్రముఖ నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ డెడ్లీ కాంబినేషన్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'భగవంత్ కేసరి' మ్యూజికల్ ప్రమోషన్స్ ప్రారంభం కానున్నాయి. సాహు గారపాటి, హరీష్ పెద్ది ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎస్ఎస్ థమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం ఫస్ట్ సింగిల్ గణేష్ సాంగ్ సెప్టెంబర్ 1న విడుదల కానుంది. బాలకృష్ణ గత చిత్రం 'అఖండ'కు ఎక్స్ టార్డినరి మ్యూజిక్ అందించిన ఎస్ఎస్ థమన్ భగవంత్ కేసరి కోసం సెన్సేషనల్ ఆల్బమ్‌ను అందించారు. టైటిల్, పోస్టర్ సూచించినట్లుగా ఇది మాస్ నంబర్ అవుతుంది. పోస్టర్‌లో మునుపెన్నడూ లేని మాస్ అవతార్‌లో డ్రమ్స్ కొడుతూ కనిపించారు బాలకృష్ణ. పాటలోని ఎనర్జీ ఆయన ముఖంలోనే కనిపిస్తుంది. పోస్టర్‌లో డ్యాన్సర్‌లను కూడా మనం చూడవచ్చు. సినిమా ఫస్ట్ గ్లిమ్ప్స్ కి టెర్రిఫిక్ రెస్పాన్స్ వచ్చింది. బాలకృష్ణ తెలంగాణ యాసలో డైలాగులు చెబుతూ అలరించారు. ఈ చిత్రంలో కాజల్ అగర్వాల్ కథానాయికగా నటిస్తుండగా, శ్రీలీల కీలక పాత్రలో కనిపించనుంది. నేషనల్ అవార్డ్ విన్నర్ అర్జున్ రాంపాల్ ఈ సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నారు.దసరా కానుకగా అక్టోబర్ 19న భగవంత్ కేసరి విడుదల కానుంది.



# న్యూయార్క్ వీధుల్లో...

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ లలో సమంత ఒకరు. దశాబ్దానికి పైగా దక్షిణాదిన సినిమాలు చేస్తూ, ఆమె అలరిస్తున్నారు. ఇప్పటికీ ఆమె యంగ్ హీరోల సరసన హీరోయిన్ రోల్స్, అందులోనూ లవ్ స్టోరీస్ చేస్తున్నారు. ప్రస్తుతం ఆమె విజయ్ దేవరకొండతో కలిసి చేసిన ఖుషీ మూవీ ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అయ్యింది. ఇటీవలే తన చేతిలో ఉన్న అన్ని సినిమా షూటింగ్స్ ని పూర్తి చేసిన సామ్, తన చికిత్స నిమిత్తం అమెరికా వెళ్లారు. ప్రస్తుతం న్యూయార్క్ వీధుల్లో సందడి చేస్తున్నారు. తాజాగా అక్కడ కొన్ని ప్రదేశాలు చూడటానికి వెళ్లారు. ఆ ఫోటోలను తన ఫ్యాన్స్ తో పంచుకున్న సమంత, క్యాప్షన్ లో చిన్నపాటి వేదాంతమే చెప్పారు. భూమి గొప్పతనం గురించి మొదలుపెట్టారు. ఈ భూమి కేవలం మనుషులదే కాదని, అన్ని జంతువులకు నిలయం అని ఆమె పేర్కొన్నారు. మన అర చేతులు గబ్బిలాల్లాగా ఉంటాయని, మన బాడీలోని సెల్స్ పైనాపిల్స్ లాగా ఉంటాయని, ఇక మన డీఎన్ఏ పుట్టగొడుగు మాదిరిగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ భూమిపై ఉన్న ప్రతి జంతువుతో మన పూర్వీకులకు సంబంధం ఉందని, అయితే కొన్ని సంబంధాలు దగ్గరగా ఉంటే, మరి కొన్ని దూరంగా ఉంటాయని పేర్కొన్నారు. కానీ, మనమంతా ఒకే ఫ్యామిలీ ట్రీకి చెందిన వాళ్లం అంటూ క్యాప్షన్ లో పేర్కొన్నారు. ఈ క్యాప్షన్ సంగతి పక్కన పెడితే, ఆ ఫోటోల్లో సమంత లుక్ బాగుంది. చాలా స్టైలిష్ గా కనపడుతున్నారు. కాగా, సమంత ఇటీవల ఖుషీ మూవీ ప్రమోషన్స్ లో భాగంగా మ్యూజిక్ కాన్సర్ట్ లో పాల్గొన్నారు. తర్వాత సోషల్ మీడియా సెలబ్రెటీలతో చిట్ చాట్ చేశారు. ఇక, ఇప్పుడు అమెరికాలోనూ తన ఖుషీ మూవీ ప్రమోట్ చేయనున్నారు. అమెరికాలోని తెలుగువారి కోసం గ్రీట్ అండ్ మీట్ ఏర్పాటు చేస్తున్నారు. దానికి టికెట్ కొనుగోలు చేసి వెళ్లినవారు సమంతను కలిసే అవకాశం ఉంటుంది. ఈ ఈవెంట్ ఆగస్టు 25న జరిగే అవకాశం ఉంది. ఇక, ఖుషీ మూవీ సెప్టెంబర్ 1వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. శివ నిర్వాణ దర్శకత్వం వహించగా, మూవీలోని పాటలు ఇప్పటికే సూపర్ హిట్ గా నిలిచాయి.

# ఇంకా తగ్గని జోరు

రకుల్ ప్రీత్ సింగ్ జోరు ఈ మధ్య టాలీవుడ్లో కాస్త తగినప్పటికీ కూడా నార్త్ ఇండస్ట్రీలో మాత్రం అమ్మడు ఏదో ఒక అవకాశం అందుకొని బాగానే హడావుడి చేస్తోంది. అంతేకాకుండా ప్రముఖ నిర్మాతతో ప్రేమాయణాన్ని కొనసాగిస్తున్న ఈ గ్లామరస్ బ్యూటీ మీడియాలో కూడా ఎప్పటికప్పుడు హాట్ టాపిక్ గా మారుతూనే ఉంది. అదేవిధంగా గ్లామరస్ ఫోటోలతో కూడా ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో తన ఉనికిని చాటుకుంటూనే ఉంది. ఇక ఈ బ్యూటీ ఇప్పటికే చాలాసార్లు బికినీలో కూడా కనిపించింది. అయినప్పటికీ కూడా ఆమె ఎలాంటి డ్రెస్ వేసిన కూడా కుర్రాళ్ళ నుంచే మంచి రియాక్షన్స్ అయితే వస్తున్నాయి. ఇక రకుల్ ప్రీత్ సింగ్ రీసెంట్ గా పోస్ట్ చేసిన మరికొన్ని ఫోటోలు కూడా మతి పోగొట్టేసే విధంగానే ఉన్నాయి. అమ్మడు గోధుమ కలర్ స్టైలిష్ డ్రెస్ లో వయ్యారంగా నిలబడి ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. పొడవాటి ఎంబ్రాయిడరీ దుస్తులలో ఫ్యాషన్ ప్రపంచంలో సరికొత్త గా హైలైట్ అవుతోంది. రకుల్ ఫ్యాషన్ ప్రపంచంలో ఎప్పటికప్పుడు సరికొత్తగా ప్రజెంట్ చేసుకుంటున్నా విధానం అయితే ఎంతగానో అట్రాక్ట్ చేస్తోంది. అమ్మడు తన గ్లామర్ తోనే ఇప్పటివరకు సినిమా ఇండస్ట్రీలో కొనసాగింది అని చెప్పవచ్చు. సక్సెస్ లేకపోయినా కూడా బ్యూటీకి తరచుగా ఇండస్ట్రీలో అవకాశాలు వస్తూనే ఉన్నాయి. ఇక హిందీలో కంటే కూడా మొదట ఈ బ్యూటీ తెలుగులోనే ఎక్కువగా స్థాయిలో అవకాశాలు అందుకుంది. కానీ ఈ మధ్యకాలంలో మాత్రం ఆమెకు తరచుగా డిజాస్టర్స్ ఎదురవుతున్నాయి. రకుల్ ప్రీత్ సింగ్ 2016లో చివరగా ధ్రువ సినిమాతో బాక్సాఫీస్ వద్ద మంచి సక్సెస్ అందుకుంది. ఆ తర్వాత తెలుగు హిందీలో గ్యాప్ లేకుండా సినిమాలు చేసుకుంటూ వచ్చింది. ఒకానొక దశలో హీరోయిన్స్ లలో అందరికంటే ఎక్కువగా రెమ్యునరేషన్ కూడా రాబట్టింది. కానీ ఆ తరువాత డిజాస్టర్స్ ఎదురయ్యాయి. ఇక ఎక్కడ కూడా సరైన సక్సెస్ అయితే రావట్లేదు. ఇక తెలుగులో ఆమె చివరిగా నటించిన చిత్రం కొండపొలం. క్రిష్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా దారుణంగా డిజాస్టర్ అయింది. ఇక ప్రస్తుతం హిందీలోనే ఆమె రెండు సినిమాలతో బిజీగా ఉంది.



# 26న 'స్కంద' ప్రీ రిలీజ్ థండర్

బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లతో ఫ్యామిలీ ఆడియన్స్‌ని మెప్పించడంలో దిట్ట. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లు చేయడంలో స్పెషలిస్ట్ అయినప్పటికీ తన సినిమాల్లో తగిన వినోదం, ఫ్యామిలీ డ్రామా ఉండేలా చూసుకుంటారు. బోయపాటి 'స్కంద' కోసం ఎనర్జిటిక్ & మాస్ ఉస్తాద్ రామ్ పోతినేనితో చేతులు కలిపారు. రాపో హైఆక్టేన్ ఎనర్జీ, ఉబర్ స్టయిల్ కి చిరునామా. రామ్ 'స్కంద' కోసం అన్ బిలివబుల్ గా మాస్ ట్రాన్స్ ఫర్మేషన్ అయ్యారు. రాపో డిఫరెంట్ షేడ్స్‌లో కనిపిస్తున్నారు. పోస్టర్స్ లో అల్ట్రా మాస్‌తో పాటు క్లాస్ లుక్స్‌లోనూ అదరగొట్టారు. కండలుతిరిగిన శరీరంతో పవర్ ఫుల్ లుక్ లో ఎక్స్ టార్డినరిగా కనిపించారు. ఈ కాంబో & కంటెంట్ 'స్కంద' మాస్, ఫ్యామిలీ ఆడియన్స్ ని సమానంగా అలరిస్తుందని సూచిస్తోంది. ఇప్పుడు, మేకర్స్ మరో అప్డేట్ తో వచ్చారు. ఈ సినిమా ప్రీ రిలీజ్ థండర్ ఆగస్ట్ 26న విడుదల కానుంది. పోస్టర్‌లో రామ్, శ్రీలీల బ్యూటీఫుల్ కెమిస్ట్రీని పంచుకున్నారు. రామ్ పంచెకట్టులో కనిపిస్తే, శ్రీలీల హాఫ్ చీరలో హోమ్లీగా కనిపిస్తుంది. పొలంలో కూర్చుని ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ అందమైన చిరునవ్వులు చిందిస్తూ కనిపించారు ఎస్ఎస్ థమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం మొదటి రెండు పాటలు సంచలన విజయం సాధించాయి. ఫస్ట్ థండర్, టైటిల్ గ్లింప్‌స్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. ప్రీరిలీజ్ థండర్ మరింతగా అంచనాలని పెంచనుంది.



# సోనూ సూద్ ప్రోత్సాహంతో పైలట్ అయ్యాడు





మానవతామూర్తి, దానశీలి, బాలీవుడ్ ప్రభంజనం సోనూ సూద్ తన దాతృత్వంతో, సేవాగుణంతో నిజ జీవితంలో హీరోగా పేరు తెచ్చుకున్నాడు. ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపిన ఆయన మరెందరో జీవితాలను మార్చి ప్రజల గుండెల్లో ఆరాధ్యుడయ్యాడు. పైలట్ కావాలి అనుకున్న ఒక సామాన్యుడి కలను సాకారం చేశాడు సోనూ సూద్. ఈ రోజు, ఆ వ్యక్తి పైలట్‌గా ఏవియేషన్ అకాడమీలో గ్రౌండ్ ఇన్‌స్ట్రక్టర్‌గా పనిచేస్తున్నాడు. సోనూ సూద్ అంటే ఏంటో ఈ సామాన్యుడి కథ ప్రపంచానికి మరోసారి తెలియజేసింది. పేదరికంలో జన్మించిన ఈ వ్యక్తి అనేక కష్టాలను అనుభవించాడు. పైలెట్ కావాలి అనేది ఆయన కళ. కానీ అది అసంభవం అని ఎప్పుడూ తన పేదరికం తనకు గుర్తు చేస్తూ ఉండేది. తన ఆలోచన తప్పు అని, విధిరాతన సైతం మార్చే ఒక మహోన్నత వ్యక్తి సోనూ సూద్ ఉన్నాడు అన్న విషయం అతనికి అప్పుడు గుర్తుకు రాలేదు. ఎయిర్‌లైన్‌లో హెల్పర్‌గా, క్లీనర్‌గా తన ప్రయాణాన్ని ప్రారంభించిన తర్వాత, అతనికి ఊహించని వ్యక్తి తన జీవితంలోకి వచ్చాడు. అతనే దేశము గర్వించదగ్గ నటుడు, సామాజికవేత్త సోనూ సూద్. "సోనూ సూద్ నాకు సహాయం చేసాడు. సోను సూద్ స్ఫూర్తితో ఆయన ఫౌండేషన్ కు అభ్యర్థించిన వెంటనే నేను ఆర్థిక సహాయం పొందాను" అని అతను వివరించాడు. అది అతని జీవిత ఆశయానికి పునరుజ్జీవం ఇచ్చింది. అతని ఆకాంక్షలకు రెక్కలనిచ్చింది. ఈ పైలట్ కథ సామాన్యుల్లో ఆశను చిగురింపచేస్తోంది. రియల్ హీరో సోను సూత్ తలుచుకుంటే తలరాతను మార్చిన ఈ కథనం నిదర్శనంగా నిలుస్తోంది. సమయానికి ప్రతిభావంతులకు నిజమైన హీరోలు చేయూతగా నిలిస్తే అద్భుతాలు సృష్టిస్తారు అనడానికి ఈ కథ నిలువెత్తు సాక్ష్యం.

# 'వృషభ' భారీ యాక్షన్ ఫస్ట్ షెడ్యూల్ పూర్తి



మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్, టాలీవుడ్ యంగ్ హీరో రోషన్ మేకా ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న పాన్ ఇండియా మూవీ 'వృషభ'... 'ది వారియర్ అరైజ్' ట్యాగ్ లైన్. జహ్రా ఖాన్, శనయ కపూర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కనెక్ట్ మీడియా, బాలాజీ టెలీఫిల్మ్స్, ఏవీఎస్ స్టూడియోస్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. నంద కిషోర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. అభిషేక్ వ్యాస్, విశాల్ గుర్నాని, జుహి పరేఖ్ మెహతా, శ్యామ్ సుందర్, ఏక్తా కపూర్, శోభా కపూర్, వరుణ్ మథూర్, సౌరభ్ మిశ్రాలు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఏకకాలంలో తెలుగు, మలయాళీ భాషల్లో తెరకెక్కిస్తున్న ఈ మూవీని హిందీ, కన్నడ, తమిళ భాషల్లోనూ రిలీజ్ చేయబోతోన్నారు. అనౌన్స్ మెంట్ రోజు ఈ సినిమా అంచనాలు పెరిగాయి. జూన్ 22న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ అయ్యింది. ఈ ఫస్ట్ షెడ్యూల్ చిత్రీకరణ పూర్తయ్యింది. ఇందులో మోహన్ లాల్, రోషన్ మేకా, శనయకపూర్, శ్రీకాంత్ మేకా, రాగిణి ద్వివేదిలపై ప్రధాన సన్నివేశాలను, భారీ యాక్షన్ సీక్వెన్సులను తెరకెక్కించారు. డైరెక్టర్ నంద కిషోర్ మాట్లాడుతూ ''ఫస్ట్ షెడ్యూల్ ను జూలైలో స్టార్ట్ చేసిన సంగతి తెలిసిందే. అనుకున్న ప్లానింగ్ ప్రకారం ఈ షెడ్యూల్ షూటింగ్ పూర్తయ్యింది. రీసెంట్ మైసూర్ లో చిత్రీకరించిన సన్నివేశాలతో ఈ షెడ్యూల్ కంప్లీట్ అయ్యింది. మా ఎంటైర్ ప్రొడక్షన్ టీమ్ రాత్రి, పగలు ఎంతో కష్టపడటంతో అనుకున్న సమయంలోనే ఇంత భారీ షెడ్యూల్ ను పూర్తి చేశాం. మోహన్ లాల్, రోషన్, శనయ, శ్రీకాంత్, రాగిణి ఇచ్చిన సపోర్ట్ గురించి ఎంత చెప్పినా తక్కువే. మన్యం పులి తర్వాత మోహన్ లాల్, పీటర్ హెయిన్స్ కాంబినేషన్ లో వస్తున్న ఈ సినిమాలోని యాక్షన్ సీక్వెన్సులు బిగ్గెస్ట్ యాక్షన్ సీక్వెన్సులుగా అందరినీ అలరిస్తాయి'' అన్నారు.

# 'ఖుషి' నుండి ఫిఫ్త్ సింగిల్



విజయ్ దేవరకొండ, సమంత పెయిర్‌గా నటించిన 'ఖుషి' సినిమా మరికొద్ది రోజుల్లోనే ప్రేక్షకులను సిల్వర్ స్క్రీన్ పై అలరించేందుకు సిద్ధమవుతోంది. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీస్ పతాకంపై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించారు. లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా దర్శకుడు శివ నిర్వాణ రూపొందించారు. 'ఖుషి' సెప్టెంబర్ 1న గ్రాండ్ గా రిలీజ్ అయ్యేందుకు రెడీ అవుతోంది. హోల్ సమ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ 'ఖుషి'కి మ్యూజిక్ ఎంత ఆకర్షణ అయ్యిందో చూస్తున్నాం. అందుకే ఈ మూవీకి స్పెషల్ గా మ్యూజిక్ కన్సర్ట్ నిర్వహించారు. ఈ మ్యూజిక్ కన్సర్ట్ కు ఆడియెన్స్ నుంచి హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ఇప్పటిదాకా ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన నాలుగు లిరికల్ సాంగ్స్ మ్యూజిక్ లవర్స్ ను ఆకట్టుకున్నాయి. ఇక ఇప్పుడు ఐదో పాట 'ఓసి పెళ్లామా..' రిలీజ్ కు రెడీ అవుతోంది. ఆగస్టు 26న ఈ పాటను విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. 'ఓసి పెళ్లామా..' పాట అనౌన్స్ మెంట్ సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్ లో షాంపేన్ తో విప్లవ్ తన ఫ్రెండ్స్ ను ఉత్సాహపరుస్తున్న మూమెంట్ ఇంప్రెస్ చేస్తోంది. సెన్సార్ నుంచి యూ/ఏ సర్టిఫికెట్ పొందిన 'ఖుషి' ఇంకో 8 రోజుల్లో పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. విప్లవ్, ఆరాధ్య ప్రేమకథను అందంగా తెరపై చూపించబోతోందీ సినిమా.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.